విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

శుక్రవారం 08 నవంబరు 2024 | 8 పేజీలు

ఆధ్యాత్మిక నగరం అభివృద్ధికి

కలసికట్టుగా పనిచేద్దాం

- ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు

- అభివృద్ధే అందరి అజెండా.. మేయర్, కమిషనర్
- అభివృద్ధికి తిరుపతి ఐకాన్ లా ఉండాలి: ఎమ్మెల్సీ

విశాలాంధ్ర-తిరుపతి: ఆధ్యాత్మిక క్షేత్రమైన తిరుపతి నగర అభివృద్ధికి రాజకీయ నాయకులు అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు కార్పొరేటర్లు, అధికారులకు పిలుపునిచ్చారు. తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ కౌన్సిల్ సమావేశం గురువారం ఎస్వీ యూనివర్సిటీ సెనేట్ హాలు నందు మేయర్ డాక్టర్ శిరీష అధ్యక్షతన కమిషనర్ ఎన్.మౌర్య అజెండాను ప్రవేశ పెట్టారు. కౌన్సిల్ సమావేశానికి ప్రత్యేక ఆహ్వానితులుగా తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, ఎం.ఎల్.సి. సిపాయి సుబ్రమణ్యం హాజరయ్యారు.

2లో

దీపం పథకానికి ఈ-కేవైసీ తప్పనిసరి

- చిత్తూరు జిల్లా జాయింట్ కలెక్టర్ జి.విద్యాధరి

విశాలాంధ్ర -చిత్తూరు : దీపం 2 పథకానికి ఈకేవైసీ తప్పనిసరి అనిజిల్లా జాయింట్ కలెక్టర్ విద్యాధరి చెప్పారు. గురువారం జెసి విలేకరులతో మాట్లాడుతూ దీపం-2 ద్వారా సంవత్సరానికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్‌లు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. డిసెంబర్ నుండి మార్చి వరకు ఒక సిలిండర్, ఏప్రిల్ నుండి జూలై వరకు ఒక సిలిండర్, ఆగస్టు నుండి నవంబర్ వరకు ఒక సిలిండర్ చొప్పున ఉచిత రీఫిల్లింగ్ చేయడం జరుగుతుందని చెప్పారు. బిపిఎల్ రేషన్‌కార్డు, ఆధార్‌కార్డ్ లింక్, యాక్టివ్ ఎల్‌పిజి కనెక్షన్, ఇ-కేవైసి ఉన్న వారు ఈ పథకానికి అర్హులని తెలిపారు. ఇ - కెవైసి కాని వారికి గ్యాస్ డెలివరీ బాయ్స్ ఇంటి దగ్గరే ఇ - కె వై సి చేస్తారని దీని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. లబ్ధిదారులు గ్యాస్ సిలిండర్ పొందే సమయంలో నగదును పూర్తిగా చెల్లించవసలసి ఉంటుందని,అర్హులైన ప్రతి ఒక్కరికి సిలిండర్ నగదు చెల్లించిన 24 నుండి 48 గం.లలోపు లబ్ధిదారుల బ్యాంక్ అకౌంట్ కు ప్రభుత్వం జమ చేస్తుందన్నారు. మొదటి ఉచిత సిలిండర్ రీఫిల్లింగ్ ను 2025 మార్చి 31 వరకు పొందవచ్చునని చెప్పారు. ఈ విషయంగా ప్రజలు ఆందోళన చెందనవసరం లేదని, అవసరమైనప్పుడు ఖాళీ సిలిండర్ ఉన్నప్పుడు గ్యాస్ సిలిండర్ బుక్ చేసుకోవచ్చున్నారు. ఉచిత గ్యాస్ సిలిండర్ పొందే విషయంలో ఏవైనా సమస్య ఉంటే 1967 టోల్ ఫ్రీ నెంబర్‌కి ఫోన్

అవగాహనతో...

క్యాన్సర్‌ను అరికట్టవచ్చు

- క్యాన్సర్ నివారణ దిశగా ప్రజలకు అవగాహన కల్పించాలి

- తిరుపతి శాసన సభ్యులు ఆరణి శ్రీనివాసులు, జిల్లా కలెక్టర్ డా. ఎస్.వెంకటేశ్వర్

విశాలాంధ్ర-తిరుపతి: ప్రపంచ క్యాన్సర్‌డే సందర్భంగా క్యాన్సర్ వ్యాధి పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకొని, ముందు జాగ్రత్త చర్యలు పాటించడం ద్వారా క్యాన్సర్ వ్యాధిని నివారించవచ్చని జిల్లా కలెక్టర్ డా. ఎస్.వెంకటేశ్వర్ పేర్కొన్నారు. గురువారం ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా ఉదయం స్విమ్స్ ఆసుపత్రి ఎంట్రన్స్ వాల్మీకి విగ్రహం వద్ద క్యాన్సర్ అవగాహన ర్యాలీలో జిల్లా కలెక్టర్ డా. ఎస్.వెంకటేశ్వర్, తిరుపతి ఎంఎల్ఏ ఆరణి శ్రీనివాసులు, ఎన్.యు.హెచ్.ఎం స్టేట్ నోడల్ ఆఫీసర్ డా. జె.విజయలక్ష్మి, డీఎంహెచ్ఓ డా. శ్రీహరిలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రస్తుత రోజుల్లో నమోదవుతున్న మరణాలలో క్యాన్సర్ బారిన పడి 5వ వంతు మరణాలు వివిధ రకాల క్యాన్సర్ ద్వారా సంభవించడం ద్వారా మరణిస్తున్నారని, ముఖ్యంగా రొమ్ము, నోటి, సర్వైకల్ క్యాన్సర్‌లను ముందుగా స్క్రీనింగ్ చేసి అరికట్టవచ్చని తెలిపారు. కొంత మంది క్యాన్సర్ కారక లక్షణాలు ఉన్నప్పటికీ అవగాహన లేక సరైన సమయానికి చికిత్స అందక చాలా మంది ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపారు. కావున ప్రతిఒక్కరూ క్యాన్సర్ వ్యాధి,నివారణ మార్గాలపై అవగాహన పెంచుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు.

2

డంపింగ్ యార్డును పరిశీలించిన టీటీడీ చైర్మన్

- వార్త 8వ పేజీలో

కృష్ణాపురం డ్యాం నీరు వృధా !

చోద్యం చూస్తున్న ఇరిగేషన్ అధికారులు

సత్వరం లీకేజీని అరికట్టాలి

: ఏపీ రైతు సంఘం, సిపిఐ

- వార్త 8వ పేజీలో

ముక్కంటి ఆలయం వద్ద...

అఘోరీ ఆత్మహత్యాయత్నం

- అడ్డుకున్న భద్రతా సిబ్బంది

తెలంగాణలో హల్ చల్ చేసిన మహిళా అఘోరి ఆంధ్రప్రదేశ్ లో కూడా దుమారం రేపుతోంది. తాజాగా గురువారం తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి క్షేత్రానికి ఆమె విచ్చేశారు. ఈ సందర్భంగా బట్టలు లేకుండా ఆలయంలోకి వెళ్లడానికి ప్రయత్నించారు. సొంత వాహనంలో వచ్చిన ఆమె శివయ్య గోపురం ద్వారా ఆలయంలోకి వెళ్లడానికి ప్రయత్నించగా హెూంగార్డులు, ప్రైవేటు సెక్యూరిటీ సిబ్బంది అడ్డుకున్నారు.

వివరాలు మెయిన్ పేజీలో

విశాలాంధ్ర ఎఫెక్ట్ EFFECT

లో ఓల్టేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం

- రూ.38 కోట్లతో 132/33 కెవి విద్యుత్ ఉపకేంద్రాన్ని వర్చువల్‌గా ప్రారంభించిన ముఖ్యమంత్రి

విశాలాంధ్ర-వి.కోట: మండలంతో పాటు బైరెడ్డిపల్లి మండలానికి శాశ్వత లో ఓల్టేజ్ సమస్యలు తీరిపోయాయి. గత ప్రభుత్వంలో నాటి విద్యుత్‌శాఖ మంత్రిగా ఉన్న పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి దృష్టికి స్థానికంగా రైతులతో పాటు ఇతర రంగాలకు చెందిన వారు లో ఓల్టేజ్ సమస్యతో పాటు కరెంటు కోతలకు గురవుతున్న విషయాన్ని అప్పటి స్థానిక శాసనసభ్యులు ఎన్.వెంకటేగౌడ తీసుకెళ్లడంతో

2లో

కలసికట్టుగా పనిచేద్దాం

(మొదటి పేజీ తరువాయి) వీరితో పాటు డిప్యూటీ మేయర్ ముద్ర నారాయణ, కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, అధికారులు కౌన్సిల్ సమావేశంలో అజెండా అంశాలపై చర్చించి అభివృద్ధి పనులకు ఆమోదించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆధ్యాత్మిక క్షేత్రమైన మనం నివాసం ఉంటున్నామని ఇది మనకెంతో అదృష్టం అన్నారు. రాజకీయాలను వదిలి అందరం కలిసికట్టుగా కూర్చుని చర్చించుకుని నగర అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఆర్థిక వనరులను సమకూర్చుకో వాలని అన్నారు. ప్రస్తుతం ఉన్న నిధులను అవసరాలను బట్టి కార్పొరేటర్లతో అధికారులు చర్చించి ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులకు వినియోగించుక ోవాలన్నారు. నగరపాలక సంస్థలు కార్పొరేటర్లు కూర్చునేందుకు హాలు ఏర్పాటు చేయాలని కమిషనర్ కు తెలిపామని అన్నారు. నగరంలో ఉన్న పార్కుల అభివృద్ధికి మొదటి ప్రాధాన్యత ఇచ్చి మరుగుదొడ్లు, నీటి సౌకర్యం కల్పించి, వాకింగ్ టాక్ మరమ్మతులు చేయాలని అన్నారు. టీ.డీ.ఆర్. బాండ్లు కొరకు పెద్ద సంఖ్యలో బాధితులు వస్తున్నారని, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరిస్తామని అన్నారు. నగరంలో రోడ్లకు పాట్ష్ వర్కులు, రోడ్లపై నీరు నిలవకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. కార్పొరేటర్లు శ్రీవారి దర్శన ఏర్పాట్ల కొరకు బోర్డులో చర్చించి మంచి నిర్ణయం తీసుకునేలా చూస్తానని తెలిపారు. మేయర్ డాక్టర్ శిరీష మాట్లాడుతూ తిరుపతి అభివృద్ధి మన అజెండాగా అందరూ ముందుకుసాగాలని అన్నారు. మంచి నిర్ణయాలకు మన కౌన్సిల్ వేదిక కావాలని, లేని పోని చర్చలు వద్దు అన్నారు. మనం చేసే అభివృద్ధి ముందు తరాలకు ఆదర్శంగా ఉండాలని అన్నారు. కమిషనర్ ఎన్.మౌర్య మాట్లాడుతూ నగరంలోని అన్ని వార్డుల్లో అభివృద్ధి పనులు జరిగేలా నిధులు కేటాయించడం జరిగిందని అన్నారు. అన్ని విభాగాల అధికారులు ఆయా వార్డుల్లో కార్పొరేటర్లకు, ప్రజలకు అందుబాటులో ఉంటారని అభివృద్ధి పనులకు తాము ఎప్పుడు బాసటగా నిలుస్తామన్నారు. ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం మాట్లాడుతూ తిరుపతికి ప్రపంచంలోనే మంచి గుర్తింపు ఉందన్నారు. తిరుపతిలో జరిగే అభివృద్ధి అందరికీ ఆదర్శం కావాలన్నారు. నగరంలో కూరగాయల మార్కెట్ వెళ్లే ఎక్కడపడితే అక్కడ షాప్ లు పెట్టడంతో అపరిశుభ్రంగా ఉందని సరి చేయాలన్నారు. హొటల్స్‌లో ఆహార పదార్థాలు సరిగా ఉండడం లేదని, అధికారులతో కూడిన టాస్క్‌ఫోర్స్ బృందం ఏర్పాటు చేయాలన్నారు. ఈ టాస్క్ ఫోర్స్ బృందం ఎప్పటికప్పుడు నగరంలో తిరుగుతూ హొటల్స్ ని తనిఖీ చేస్తే ప్రజలకు మంచి ఆహారం ఉంటుందన్నారు. డిప్యూటీ మేయర్ ముద్ర నారాయణ మాట్లాడుతూ టౌన్ క్లబ్ వారి వద్ద నుండి తీసుకున్న స్థలమునకు టీడీఆర్ బాండు వెంటనే ఇవ్వాలని అన్నారు, ఎం.పి., ఎమ్మెల్యే లు చొరవ చూపి నగర అభివృద్ధికి నిధులు తెప్పించాలని కోరారు. పలువురు కార్పొరేటర్లు తమ వార్డుల్లో సమస్యలు పరిష్కరించాలని, వార్డుల నవివృద్ధికి మరిన్ని నిధులు వెచ్చించాలని కోరారు.

క్యాన్సర్‌ను అరికట్టవచ్చు

(మొదటి పేజీ తరువాయి) ఈ చికిత్సలను ప్రభుత్వం ఉచితంగా రుయా, స్విమ్స్ ఆసుపత్రులో అందుబాటులో ఉంచిందని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. తిరుపతి శాసన సభ్యులు మాట్లాడుతూ... ప్రపంచ క్యాన్సర్ నివారణ దినోత్సవం సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తోందని అన్నారు. ఈ క్యాన్సర్ నివారణ చర్యలో భాగంగా ప్రజలలో అవగాహన కల్పించడం కోసం ఏఎన్ఎంలు ఇంటింటికి వెళ్లి సర్వే నిర్వహించి క్యాన్సర్ అనుమానిత లక్షణాలు ఉన్న వారిని గుర్తించి చికిత్స అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎం.ఎల్.ఏ సుగుణమ్మ, రుయా, సిమ్స్ ఆస్పత్రుల సుపరిండెంట్లు డా. రవి ప్రభు, డా. రామ్, ఆర్ఎంఓ డా. కోటిరెడ్డి, మెడికల్ కాలేజి ప్రిన్సిపాల్ డా. చంద్రశేఖర్, స్విమ్స్ క్యాన్సర్ విభాగ నోడల్ ఆఫీసర్ డా.నాగరాజు, అసిస్టెంట్ డైరెక్టర్ రాజశేఖర్, ఒమేగా, టాటా క్యాన్సర్ హాస్పిటల్ వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

శాశ్వత పరిష్కారం

(మొదటి పేజీ తరువాయి) స్పందించిన మాజీ మంత్రి పెద్దిరెడ్డి అప్పట్లో రూ.38 కోట్ల తో విద్యుత్ ఉప కేంద్రాన్ని మంజూరు చేయించి భూమి పూజ చేసిన విషయం పాఠకులకు విదితమే. కాగా ఉప కేంద్రం నిర్మాణం పూర్తి చేసుకొని ప్రజా వినియోగార్థం సిద్ధమైంది. దీంతో రెండు మండలాల రైతాంగానికి అలాగే గృహ, ఇతర రంగాలకు నాణ్యమైన విద్యుత్ అందించేందుకు గురువారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విద్యుత్ ఉప కేంద్రాన్ని వర్చువల్ గా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఎల్ఈడి స్క్రీన్‌పై ముఖ్యమంత్రి విద్యుత్ ఉప కేంద్రం ప్రారంభించడాన్ని స్థానిక శాసనసభ్యులు ఎన్.అమర్నాథ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్‌లు అధికారులు, ప్రజాప్రతినిధులతో కలసి తిలకించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు అమర్నాథ్ రెడ్డి కలెక్టర్ సుమిత్ కుమార్‌తో కలసి జ్యోతి ప్రజ్వ లన చేసి శిలాఫలకాన్ని ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ ఈ ఉప కేంద్రం ఏర్పాటు వల్ల వి.కోట, బైరెడ్డిపల్లి అలాగే శాంతిపురం మండలాల పరిధిలో వ్యవసాయ, గృహ రంగాలకు మెరుగైన విద్యుత్తు అందించేందుకు అధిక స్థాయి ఓల్టేజీ సామర్థ్యం కలిగిన 132/33 కె.వి. విద్యుత్ ఉప కేంద్రం నిర్మాణం ద్వారా సుమారు 46 వేల మందికి లబ్ధి చేకూరుతుందన్నారు. ట్రాన్స్ ఫార్మర్ సామర్థ్యం 231.5 యం.వి.ఎ ఉన్న 132 కె.వి లైను (1.706 కి.మీ): ప్రస్తుతం ఉన్న 132 కె.వి. పలమ నేరు శాంతిపురం లైనును 132/33 కె.వి. పద్ధతిలో వి.కోటకు కలిపినట్లు తెలిపారు. వ్యవసాయానికి పగటి పూట 9 గంటల నిరంతర విద్యుత్ సరఫరా చేస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పలమనేరు ఆర్డీఓ భవానీ, ఈఈ శ్రీనివాస మూర్తి, ఏపీ ట్రాన్స్ కో ఈఈ చంద్ర శేఖర్, ఏడిఈ చిన్నప్ప, ఏడి గణేష్ రెడ్డి, తహసిల్దార్ పార్వతి, తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ రామచంద్ర నాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు రంగనాథ్, క్లస్టర్ ఇన్చార్జి రాంబాబు, తెలుగుయువత అధ్యక్షుడు ధీరజ్‌తో పాటు అధికారులు పాల్గొన్నారు.

అర్హులైన వారికి విధిగా రుణాలు మంజూరు చేయాలి: కలెక్టర్

విశాలాంధ్ర -చిత్తూరు : పి ఎం విశ్వ కర్మ యోజనా పథకం కింద అర్హులైన వారికి రుణాలు మంజూరు చేయడంలో బ్యాంకర్లు సహకరిం చాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు.గురువారం సాయ ంత్రం జిల్లా సచివాలయంలోని సమావేశపు మందిరం నందు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పి ఎం విశ్వకర్మ యోజన కింద బ్యాంక్ రుణాలు మంజూరుకు సంబంధించి డి ఆర్ డి ఏ, మెప్మాపి డిలు, ఎల్ డి ఎం, నైపుణ్యాభివృద్ధి అధికారి, బ్యాంకుల మేనేజర్లతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. కేంద్ర ప్రభుత్వం పీఎం విశ్వకర్మ యోజనను ప్రారంభించిందని, కేవలం 5 శాతం వడ్డీకే రూ.3 లక్షల వరకు లోన్ అందించడం జరుగుతుందని, సంప్రదాయ పని ముట్లను, చేతి వృత్తులను ఉపయోగించి పని చేసే కళాకారుల కుటుంబ ఆధారిత వృత్తులను బలోపేతం చేయడమే ఈ పథకం ముఖ్య ఉద్దేశ్యమన్నారు. చేతి పనుల వారు, కళాకారులు చేసే ఉత్పత్తుల నాణ్యతను పెంచడం, వారిని దేశీయ,గ్లోబల్ మార్కెట్ తో అనుసంధానించడం ఈ స్కీమ్ వెనుకున్న మరో ముఖ్య ఉద్దేశమన్నారు.ఈ పథకం కింద కేవలం 5 శాతం వడ్డీతో తొలి విడత కింద రూ. 1లక్ష వరకు, రెండో విడత కింద రూ. 2 లక్షల రుణం అందిస్తారని, ఇది ఇతర లోన్లతో పోలిస్తే వడ్డీ చాలా తక్కువని అన్నారు. అర్హులైన వారికి రుణాలు మంజూరుకు బ్యాంకర్లు చొరవ చూపాలని, ప్రతి బ్యాంకుకు నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయడంలో బ్యాంకర్లు కృషి చేయాల న్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు డి ఆర్ డి ఏ,మెప్మా పి డిలు రవి కుమార్ నాయుడు,రాదమ్మ,ఎల్ డి ఎంహరీష్,నైపుణ్యాభివృద్ధి అధికారి గుణశేఖర్ రెడ్డి,జి ఎం డి ఐ సి చంద్రశేఖర్ ఇతర బ్యాంక్ అధికారులు పాల్గొన్నారు.

క్యాన్సర్ వ్యాధి పై అవగాహన కలిగి ఉండాలి

- డాక్టర్ దివాకర్

విశాలాంధ్ర -బుచ్చినాయుడు కండ్రిగ :- క్యాన్సర్ వ్యాధి పై అవగాహన కలిగి ఉండాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య అధికారి దివాకర్ తెలిపారు మండలంలో గురువారం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య సిబ్బందితో గ్రామాలలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ప్రపంచ క్యాన్సర్ నివారణ దినోత్సవం పురస్కరించుకొని ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి మాట్లాడుతూ, సాధారణంగా మానవ శరీరంలో కణ విభజనలు ఒక క్రమ పద్ధతిలో జరుగుతాయి. అయితే కొన్ని కారణాలవల్ల ఆ కణాలు నియంత్రణ కోల్పోయి చాలా వేగంగా అనియంత్రితంగా విభజన చెంది కణ సమూహాలుగా ఏర్పడే స్థితిని క్యాన్సర్ అంటారు. ఈ క్యాన్సర్ కణాలు ముందుగా స్థానిక కణజాలం పైన దాడి చేసి వాటిని నాశనం చేయడమే కాకుండా మన శరీరంలోని రక్తము మరియు సోషరసవ్యవస్థ ద్వారా ఇతర భాగాలకు కూడా వ్యాపిస్తుంది. కాబట్టి క్యాన్సరు మన శరీరంలోని ఏ భాగానికైనా వచ్చే అవకాశం ఉంటుంది. మారిన జీవనశైలి మరియు వివిధ రకాల ఆహారపు అలవాట్ల వల్ల లింగభేదం లేకుండా చాలామందికి అనేక రకాల క్యాన్సర్ల బారిన పడుతున్నారు. నోరు ఛాతి ఊపిరితిత్తులు గొంతు స్వర పేటిక రొమ్ము శ్వాసకోశ ప్రోస్టేటివ్ జీర్ణాశయ కాలేయ క్యాన్సర్లు వంటి దాదాపు 100కు పైగా క్యాన్సర్ రకాలు ఉన్నాయి క్యాన్సర్ రావడానికి గల కారణాలు వ్యాయామం శారీరక శ్రమ లేకపోవడం, అధిక బరువు మరియు ఊబకాయం కలిగి ఉండటం, రక్తంలో చక్కెర స్థాయిలు అధికంగా ఉండటం, ఉప్పు అధికంగా ఉండే ఆహారాలను తీసుకోవడం, పండ్లు పాలను తగినంతగా తీసుకోకపోవడం, పొగాకు వాడకం మరియు మద్యం సేవించడం, వారసత్వంగా కూడా క్యాన్సర్ వ్యాధి వచ్చే అవకాశాలు ఉన్నాయి. ఇవి కాక రేడియేషన్ ప్రభావానికి గురికావడం మరియు పర్యావరణ కాలుష్యాలు కూడా క్యాన్సర్లు దారితీస్తున్నాయి.కాబట్టి క్యాన్సర్ నివారణకు అవగాహన కార్యక్రమాలు చాలా ముఖ్యము. 18 సంవత్సర ములు పూర్తయిన వారందరూ కూడా ముఖ్యముగా నోరు, రొమ్ము క్యాన్సరు మరియు గర్భశయ క్యాన్సర్లకు సంబంధించి పరీక్షలు చేసుకోవలసి ఉంటుంది. జీవనశైలిలో కూడా మార్పు తీసుకుని రావడం ద్వారా, తొందరగా ఈ క్యాన్సర్ని గుర్తించడం ద్వారా వీటిని అధిగమించవచ్చు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అధికారి వెంకటేశులు, సిబ్బంది ఆశాలో ఏఎన్ఎంలు, ఎంఎల్ హెచ్పీలు పాల్గొన్నారు.

క్యాన్సర్‌పై అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర - ఎర్రవారిపాలెం : ప్రపంచ క్యాన్సర్ నివారణ దినోత్సవం సందర్భంగా గురువారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ర్యాలీ నిర్వహించినట్లు ఎర్ర వారి పాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ కళ్యాణ్ కుమార్ రెడ్డి తెలియజే శారు. ఈ సందర్భంగా డాక్టర్ కళ్యాణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ జాతీయ క్యాన్సాల్టాడుతూ క్యాన్సర్ వ్యాధి మొదటి దశలోనే గుర్తిస్తే పూర్తిగా నయం చేయవచ్చని తెలిపారు. ప్రస్తుతం ఎన్నో వైద్య విధానాలు అందుబాటులో ఉన్నాయని మహిళలు ఎప్పటికప్పుడు పరీక్షలు చేసుకోవాలని కోరారు. అలాగే ఏడాదికి ఒకసారి అయినా బెస్ట్ సర్వేకల్ క్యాన్సర్ పరీక్ష తప్పనిసరిగా చేసుకోవా లన్నారు. నేడు ప్రధానంగా రొమ్ము క్యాన్సర్ కు అనేకమంది గురవుత ున్నారని గుర్తు చేశారు. అదేవిధంగా పొగాకు ఉత్పత్తులు, మద్యం వాడకం వల్ల నోటి, స్వర్ణ పేటిక క్యాన్సర్ బాధితులు ఎక్కువవుతున్నారు అన్నారు. అలాగే క్యాన్సర్ వ్యాధిపై నిర్లక్ష్యం వద్దని అను మానం ఉంటే వెంటనే వైద్యులను సంప్ర దించాలని కోరారు. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో క్యాన్సర్ విభాగం ఉంద న్నారు. శస్త్ర చికిత్సలు, కిమ్ము థెరపీ చికి త్సలు అందిస్తూ తో పాటు ఆహారపు అల వాట్లు మార్పు చేసుకోవాలని తెలి పారు. ఆకలి తగ్గిపోయిన ఒకసారిగా బరువు తగ్గినా వెంటనే వైద్యులను సంప్రదించా లన్నారు. ప్రస్తుతం క్యాన్సర్ కేసులు పెరగ డం బాధాకరమన్నారు. మహిళలు కనీసం ఏడాదికి ఒకసారి అయి నా బెస్ట్ క్యాన్సర్, సర్వేకల్ క్యాన్సర్ పరీక్షలు చేసుకోవాలని కోరారు. 13, 14 సంవత్సరాల వయసు ఉన్న యువతులు తప్పనిసరిగా వ్యాధి నిరోధక ఇంజక్షన్లు వేసుకోవాలని తెలియ జేశారు. ఈ కార్యక్ర మంలో వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.



షిరిడి సాయిబాబా ఆలయంలో గురువారం పూజలు

విశాలాంధ్ర - చౌడేపల్లి : స్థానిక షిరిడి సాయిబాబా ఆలయంలో గురువారం విశేష పూజలు జరిగాయి ఉదయాన్నే ఆలయ ప్రధాన అర్చకుడు వృద్ధి నవీన్ ఆధ్వర్యంలో స్వామివారికి విశేష అభిషేకము అలంకరణ గావించారు కాగడ హారతి లతో ఆలయం దద్దరిల్లింది అధిక సంఖ్యలో వచ్చిన భక్తులకు నిర్వాహకులు స్వామివారి పవిత్ర తీర్థప్రసాదాలు అందించారు.

CHANGE OF NAME

I, PG ANITA KUMARI (Old Name), W/o. Sandireddy Naga Manohar, Resident of Door No: 3-2-202, 4th Street, S2 Enclave, Raja Gopala Puram, Naidupeta, Tirupathi - 524126, Andhra Pradesh. I have changed my name as SANDIREDDY ANITA (New Name) W/o. Sandireddy Naga Manohar. Hereafter my name is known as SANDIREDDY ANITA (New Name) W/o. Sandireddy Naga Manohar.

విశాలాంధ్ర

టిటిడి బోర్డు మెంబర్‌గా భానుప్రకాష్‌రెడ్డి ప్రమాణస్వీకారం

విశాలాంధ్ర - తిరుపతి : తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యులుగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి భాను ప్రకాష్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. దర్శనా నంతరం శ్రీవారి ఆలయం ముంగిట భాను ప్రకాష్ రెడ్డికి తిరుపతి జిల్లా అధికార ప్రతినిధి పొనగంట భాస్కర్ దుశ్శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలియ జేశారు. వీరితోపాటు బిజెపి తిరుపతి జిల్లా అధ్యక్షులు డాక్టర్ చంద్రప్ప ,బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సన్నారెడ్డి దయాకర్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శిలు కోలా ఆనంద్, ముని సుబ్రమణ్యం,రాష్ట్ర అధికార ప్రతినిధి సామంచి శ్రీనివాస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు కండ్రిగఉమా , డాక్టర్ శ్రీహరి, తిరుపతి నియో జకవర్గ కన్వీనర్ అజయ్ కుమార్, బిజెపి జిల్లా ప్రధానకార్యదర్శిలు టిడి వరప్రసాద్,తంజా మోహన్ , డాక్టర్ల్ పెనుబాల చంద్రశేఖర్ ,బీడీ బాలాజీ, కార్యదర్శులు మల్ల కుప్పం శేఖర్, డాక్టర్ నరేష్ నాయకులు,బాల భాస్కర్,హరి,జీవన్ రాయల్ తదితరులు పాల్గొని అభినందనలు తెలియజేశారు.

క్వారీ తవ్వకాలతో గ్రామానికి ముప్పులేదు

విశాలాంధ్ర- ఓజిలి: ఆర్మీనుపాడు గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న క్వారీను తవ్వడం వలన ఆ గ్రామానికి ఎలాంటి ముప్పు లేదని క్వారీ సీఈవో శ్రీనివాసులు సాయి గురువారం మీడి యాకు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇద్దరు స్వార్థ ప్రయో జనాల కోసం క్వారీ తవ్వకాలను అడ్డుకుంటున్నారని ఆయన తెలియజేశారు. మాకు ప్రభుత్వం ద్వారా అనుమతులన్నీ వచ్చాయని తెలిపారు. ఆర్మీలపాడు కొండ సమీపంలో ఇంకా అనేక క్వారీలు ఉన్నాయని వారిని ఎలాంటి ఇబ్బంది పెట్టడం లేదని, మమ్ములను మాత్రం ఉద్దేశపూ ర్వకంగా తవ్వకాలను అడ్డుకుంటున్నారన్నారు. మాకు సహకరిస్తే గ్రామానికి ఎలాంటి ప్రమా దం లేకుండా క్వారీ త్రవ్వకాలు చేపట్టి గ్రామ అభివృద్ధికి సహరిస్తామని క్వారీ సీఈవో శ్రీనివాస్ సాయి తెలియజేశారు.

వాలంటీర్ టీచర్లకు ఉల్లాస్‌పై శిక్షణ

విశాలాంధ్ర - చౌడేపల్లి : వయోజన విద్యపై స్థానిక ఐకెపి భవనంలో వాలంటీర్ టీచర్లకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సంద ర్భంగా ఎంపీడీవో లీలా మాధవి ప్రసంగిస్తూ మం డల వ్యాప్తంగా 32 గ్రామ సమాఖ్యల పరిధిలో 1385 మంది చదువు రాని వారిని గుర్తించడం జరిగిందన్నారు. ఆయా గ్రామాల్లోని అంగన్వాడీ కమ్యూనిటీ ప్రాథమిక పాఠశాలల్లో వారిని తొలి దశ ఆరు నెలల్లో అక్షర జ్ఞానులుగా తీర్చిది ద్దడం జరుగుతుం దన్నారు. ఉల్లాస్ కార్యక్రమం నిరంతరంగా కొనసాగుతుందని ఆమె అన్నారు. ప్రతి వాలంటీ టీచర్ పరిధిలో పది నుంచి 15 మందికి తర్ఫీదు ఇస్తారన్నారు. అనంతరం ఉల్లాస్ బోధనా పద్ధతులపై వాలంటీర్ టీచర్లకు శిక్షణలు ఇచ్చారు. ఐకెపి ఎపిఎం సుబ్రహ్మణ్యం సీసీలు సుగుణ రమేష్ శ్రీనివాసులు సంఘ మిత్రలు మండలంలోని వాలంటీర్లు పాల్గొన్నారు.

క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలపై ర్యాలీ

విశాలాంధ్ర -చౌడేపల్లి : క్యాన్సర్ ముందస్తు స్క్రీనింగ్ పరీక్షలపై మండల వ్యాప్తంగా విద్యార్థులతో ర్యాలీలు నిర్వహించారు. క్యాన్సర్ పై విజయం స్క్రీనింగ్ తో సాధ్యం అంటూ విద్యార్థులు స్థానికులు నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు ఇంటి వద్దనే 18 ఏళ్ల వయసు దాటిన ప్రతి పౌరులకి ఉచితంగా పరీక్షలో చేస్తారని ముందస్తు పరీక్షలతో క్యాన్సర్ నుండి రక్షణ పొందవచ్చునని వైద్యాధికారులు వెల్లడిం చారు. క్యాన్సర్ రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాలకు చెందిన ఉపాధ్యాయులు విద్యార్థులు ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

వాలంటీర్లకు శిక్షణ కార్యక్రమం

విశాలాంధ్ర -కార్వేటినగరం : కార్వేటినగరంలోని వెలుగు కార్యాలయంలో ఎంపీడీవో చంద్ర మౌళి ఆధ్వర్యంలో ఉల్లాస్ ప్రోగ్రాం ద్వారా వయోజనవిద్య లో అమలులో భాగంగా స్వచ్ఛంద వాలంటీర్లకు, సంఘమి త్రలకు గురువారం శిక్షణ కార్యక్రమం నిర్వ హించారు. వాలంటీర్లు ఈ సందర్భంగా వాలం టీర్లు అంకిత భావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. గ్రామాలలో అంద రూ నిరక్షరాస్యులు లేకుండా ఉంటే గ్రామాల అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ కార్యక్ర మంలో ఎంఈఓ విజయ్ కుమార్ వెలుగు ఏపిఎం కవిత, స్వచ్ఛంద వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

నైపుణ్యత పెంపుదలపై శిక్షణ

విశాలాంధ్ర - సూళ్లూరుపేట : సూళ్లూరుపేట , సహాయ వ్యవసాయ సంచాలకులు వారి కార్యాలయంలో సూళ్లూరుపేట సబ్ డివిజన్ విఏఏ,ఏఈ ఓ,, మరియు వ్యవసాయ అధికారులు కు ఏడిఏ, సూళ్లూరుపేట, అనిత ఆధ్వర్యంలో నైపుణ్యత పెంపుదల మీద శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో తిరుపతి, జిల్లా వనరుల కేంద్రం ,ఏ.డి.ఏ.లక్ష్మి, ఏవో.శశిధర్ ,సూళ్లూరుపేట, తడ, దొరవారిసత్రం, వ్యవసాయ అధికారులు . కవిత, . జ్యోతిర్మయి, .కిరణ్, మూడు మండలాల విఏఏలు, ఏఈఓలు హాజరైనారు. ఏడిఏ లక్ష్మీ మాట్లాడుతూ ఈ సీజన్‌లో జరుగుచున్న పోలంబడిలో చేయు పద్ధతులు గురించి వివరించారు. ఈ పొలంబడి ద్వారా వచ్చిన దిగుబడిని సర్టిపై ఏజెన్సీతో ఎఫ్‌పిఓ ద్వారా సర్టిపై చేపించి, మంచి క్వాలిటీ ధాన్యంను సరఫరా చేయడంతో జిడిపిని పెంచడం లో అగ్రికల్చర్ పాత్ర పెరుగుతుంది అని చెప్పారు. ఏవోశశిధర్ మాట్లాడుతూ వరిలో పురుగులు, తెగుళ్లు గురుంచి అవగాహన కల్పించారు.

ఏఐఎస్ఎఫ్ 49వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

యూనివర్సిటీలో ఖాళీగావున్న ప్రొఫెసర్ పోస్టులను భర్తీచేయాలి

పెండింగ్‌లో ఉన్న ఫీజు బకాయిలను వెంటనే విడుదల చేయాలి: ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి చలపతి

విశాలాంధ్ర - తిరుపతి : స్థానిక తిరుపతి ఎస్వి యూనివర్సిటీ లోని వామన్ రావ్ భవన్ ముందు ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో 49వ రాష్ట్ర మహాసభల గోడపత్రికలను విడుదల చేయడం జరిగింది.ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి చలపతి, మాట్లాడుతు సెంట్రల్ యూనివర్సిటీ లో విద్యార్థుల సమస్యలను పరిస్కరం చేయాలనీ ఎదవిధంగా పెలోషిప్లు ఇవ్వాలని, రాష్ట్రనికి కేటాయించిన ఐఐటీ, ఐజర్, ఐఐఐటీ,విద్యాసంస్థల ను కేటాయించిన కొన్ని చోట్ల కేంద్ర విద్యాసంస్థల పునాధులకి పరిమితం అయిందని వెంటనే వాటిని పూర్తి చేయాలనీ కోరారు..సంక్షేమ హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిస్కారం చేసి నూతన భవనాలు ను ఏర్పాటు చేయాలనీ రాష్ట్రము లో కాలిగా వున్నా కామటి, వార్డెన్, కుక్, వాచ్మెన్, పోస్ట్ లను భర్తీ చేసి పెరుగు తున్న నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా సంక్షేమ హాస్టల్ మెస్ బిల్లులను పెంచాలని, పెండింగ్ లో వున్నా కాస్మోటిక్, మెస్ బిల్లులను విడుదల చేయాలన్నారు..సుధీర్ ప్రాంతాల నుంచి మండలా లకు, పట్టణాలకు వచ్చి చదువుకుంటున్న ప్రభుత్వ జూనియర్ కళాశా ల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలనీ, రాష్ట్ర వ్యాప్తంగా మండలానికి ఒక ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కాలేజ్ లను ఏర్పాటు చేయాలన్నారు..యూనివర్సిటీలో విద్యార్థులకు నాసిరకం భోజనము పెడుతూ మెస్ బిల్లులు పేరుతో నెలకు ప్రతి విద్యార్థి దగ్గర నుంచి 3000 రూపాయిలు పైగా వసూలు చేయడం బాధాకరం అని, యూని వర్సిటీలో చదివే విద్యార్థులందరు వెనుకబడిన ప్రాంతాల నుంచి వచ్చి చదువుకునే వారు కాబట్టి రాష్ట్రలో వున్నా అన్ని యూని వర్సిటీ లో ఉచిత భోజన పథకాన్ని అమలు చేయాలన్నారు..ఎన్నికల సమయం లో దేశ ప్రధాని మోదీ గారు నిరుద్యోగ యువకులకు సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తానని చెప్పు ఒక ఉద్యోగం కూడా భర్తీ చేయకపోవడం చాలా బాధాకరమని, రోజు రోజు కి దేశం లో అత్యా చారాలు పెరిగిపోతున్న హెూమినిష్టర్ అమిత్ షా స్పందించక పోవడం సిగ్గుచేటని, భేటీ బచావో, భేటీ పడావో అనే పథకాలు ఏమైయ్యాయని ఏదేవా చేసారు.రాష్ట్రములో కాలిగా వున్నా అధ్యాపక, పోలీస్, గ్రూప్ 1, గగ్రూప్ 2 ఉద్యోగాలను భర్తీ చేయాలనీ మెగా డిఎసి నిర్వహి స్తామని చేపి మళ్ళీ వాయిదా వేయడం నిరుద్యో గులను మోసం చేయ డమన్నారు.రాష్ట్రములో వున్నా విద్యార్థుల సమ స్యల పరిస్కారం కోసం ఈ నెల 27నుంచి 30 వరకు విజయ నగరం లో జరిగే ఏఐఎస్ఎఫ్ 49వ రాష్ట్ర మహాసభల్లో తీర్మానం చేసి పోరా టానికి సిద్ధం కావాలని తిరుపతి జిల్లా నుంచి ఈ మహాసభలకు వేలాది మంది విద్యార్థులు తరలివచ్చి జైప్రదం చేయాలనీ కోరారు. యూనివర్సిటీ అధ్యక్ష, కార్యదర్శిలు రంజిత్, చంద్ర నాయక్, నాగర అధ్యక్షులు హరి కృష్ణ, లేడీ కన్వీనర్లు శివరామకుమారి , శారా వరాలు, శ్రావణి, వనిత, మల్లి కా, వాణిశ్రీ , మౌనిక, పద్మ ప్రియా, స్నేహ, నరసింహులు, రాజు, తదితరులు పాల్గొనడం జరిగింది.

చింతపండు వ్యాపారస్తులకు అండగా ఉంటాం

- టిడిపి ఇన్‌చార్జి చల్లా రామచంద్రారెడ్డి

విశాలాంధ్ర - పుంగనూరు: పట్టణంలోని మార్కెట్ యార్డ్ నందు టిడిపి మైనార్టీ యు నాయకులు సయ్యద్ సుహేల్ భాష ఆధ్వర్యంలో చింతపండు వ్యాపారస్తులు తమ సమస్యల పరిష్కారం కోసం సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా టిడిపి ఇన్చార్జ్ చల్లా రామచంద్రారెడ్డి పాల్గొని ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా చింతపండు వ్యాపారస్తులు అనేక సమస్యలతో ఇబ్బంది పడుతున్నారని మా దృష్టికి తేవడం జరిగిందన్నారు వారి సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయు డుతో మాట్లాడడం జరుగుతుందని ఆయన వారికి హామీ ఇచ్చారు అంతేకాకుండా మార్కెట్ యార్డ్ నందు చింతపండు వ్యాపారస్తులకు అద్దె గదు లు కూడా కేటాయిం చడం జరుగుతుందని ఆయన వారికి వివరించారు ఏ సమస్య ఉన్న పరిష్కరించడం కొరకే మా ప్రభుత్వం పని చేస్తుందని వారు తెలియజే యడం జరిగింది. అనంతరం టిడిపి ఇన్చార్ చల్లా రామచంద్రారెడ్డిని చింతపండు వ్యాపార స్తులు ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు మాధవరెడ్డి సివిరెడ్డి పోలీస్ గిరి శ్రీకాంత్ సుబ్రమణ్యం రాజు సమీపతి యాదవ్ గంగాధర్ చింతపండు వ్యాపారస్తులు తదితరులు పాల్గొన్నారు.

రీ సర్వేలో తప్పులు ఉంటే సరిదిద్దుతాం

- గూడూరు తహసీల్దార్ చంద్ర శేఖర్

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు మండల పరిధిలోని కాంద్రగ్రామం నందు రీ సర్వే ప్రాజెక్ట్ గ్రామ సభ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా తహసీ ల్దార్ చంద్ర శేఖర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ రీ సర్వేలో తప్పులు ఉంటే సరిది ద్దుతామని తెలిపారు. భూములు మ్యూటేషన్ అవసరమైన వారికి మ్యుటేషన్ చేయించుకునే విష యమై సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మం డల సర్వేయర్ విశ్వ నాథం, మండల అధ్యక్షులు వెంకటేశ్వర రాజు , గ్రామస్తులు పాల్గొన్నారు.

విద్యలేని వారికి వయోజన విద్యను అందించాలి: ఇన్‌చార్జి ఎంపీడీవో

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ : గ్రామాలలో విద్యులు కోల్పోయిన వారికి వయోజన విద్యుత్ ద్వారా నిరక్షరాస్యత నుండి అక్షరాస్యత లోకి నడిపించాలని ఇన్చార్జి ఎంపీడీవో త్రివిక్రమ్ రావు పేర్కొన్నారు. మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయంలో గురువారం ఏపిఎం మునెయ్య ఆధ్వర్యంలో విద్యాశాఖ అధికారులు మొదటి విద్యాశాఖ అధికారి కే.రవీంద్రనాథ్, రెండోవ విద్యాశాఖ అధికారి ఆవల ముని సుబ్రహ్మణ్యం అధ్యక్షతన. ఉల్లాస్ కార్యక్ర మంలో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఇన్చార్జ్ ఎంపీడీవో త్రివిక్రమ్ రావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఉల్లాస్ స్కీమ్ 2024ను ప్రారంభించింది . భారతదేశంలోని 15 సంవత్స రాల కంటే ఎక్కువ వయస్సు ఉండి చదువుకోని పౌరులందరికీ ప్రాథమిక విద్యను అందించడానికి కేంద్ర ప్రభుత్వం ఉల్లాస్ స్కీమ్ 2024ను ప్రవేశపె ట్టింది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకాన్ని ఆర్థికంగా ఆమోదిం చింది. 2022 నుండి 2027 వరకు భారతదేశ ంలోని నిరక్షరా స్యులైన పౌరులందరికీ వయోజన విద్యను అందించ డానికి. ఈ పథకం సహాయంతో, సరైన విద్యను పొందాలనుకునే పౌరులందరికీ విద్యను అందించాలని భారత ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ పథకం యొక్క ప్రయోజనాలను పొందాలనుకునే భారతీయ పౌరులందరూ అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించి దరఖాస్తు ఫారమ్‌ను ఆన్‌లైన్‌లో పూరించాలని తెలిపారు. అనంతరం విద్యాశాఖ అధిక ారులు ఇద్దరు మాట్లాడుతూ ఉల్లాస్ పథకం అంటే భారతదేశంలోని విద్య లేని పౌరులందరికీ వయోజన విద్యను అందించడానికి భారత కేంద్ర ప్రభుత్వం ఉల్లాస్ పథకాన్ని ప్రారంభించింది . 2011 జనాభా లెక్కల ప్రకారం భారతదేశంలో నిరక్షరాస్యులైన 15 ఏళ్లు మరియు అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న వారిని గుర్తించి వారికి విద్యను కల్పించాల్సిన అవసరం ఉంద న్నారు.ఉల్లాస్ పథకం సహాయంతో నిరక్షరా స్యులైన పౌరులకు విద్యా సౌకర్యాలు కల్పించేందుకు అధికారులు సర్వం సిద్ధం చేస్తు న్నారు. ఉల్లాస్ పథకం లక్ష్యం భారతదేశంలో అక్షరాస్యత రేటును గణనీయంగా పెంచడం కోసం ఈ పథకాన్ని ప్రారంబించడం యొక్క ప్రధాన లక్ష్యం. ప్రోగ్రామ్ చదవడం, రాయ డం, సంఖ్యా నైపుణ్యాలతో సహా క్రియా త్మక అక్షరాస్యతను అందించడంపై దృష్టి పెడుతుందన్నారు .మరి యుజీవిత నైపుణ్యా లతో సుసంపన్నం చేస్తున్నది ఈ పథకం సహా యంతో, పౌరులు ఆర్థిక అక్షరాస్యత, డిజిటల్ అక్షరాస్యత, న్యాయ పరమైన అక్షరా స్యత, ఆరోగ్య సంరక్షణ మరియు అవగాహన, పిల్లల సంరక్షణ , విద్య, కుటుంబ సంక్షేమం మొదలైన వివిధ జీవన నైపుణ్యాలను నేర్చుకోవచ్చు. పథకం అమలు కోసం, భారత ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు పొదుపు సంఘాలు వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

ఇసుకను అందుబాటులోకి తెచ్చి కార్మికులకు ఉపాధి కల్పించాలి

భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎన్ శ్రీరాములు డిమాండ్

విశాలాంధ్ర-పుత్తూరు టౌన్: ఇసుక సక్రమంగా అమలు చేయాలని భవన నిర్మాణ కార్మికులు గురువారం ఉదయం 11 గంటలకు నారాయణవనం మండలం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ధర్నా చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి శ్రీరాములు హాజరై భవన నిర్మాణ కార్మికులు ఇసుక లేక కార్మికుల కుటుంబాల గడవలేని స్థితిలో ఇబ్బందులు పడుతున్నారని తెలియజేశారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని అలాగే గత ప్రభుత్వం సంక్షేమ బోర్డు నిధులు దుర్వినియోగం చేసి ప్రభుత్వ కార్యకలాపాలకు వాడుకొని భవన నిర్మాణ కార్మికులకు ఎటువంటి స్కీమ్స్ రిలీజ్ చేయకుండా ఇబ్బందులు పెట్టారని అలాగే రాష్ట్రంలో దాదాపు 40 వేలకు పైగా క్లైములు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ఈ క్లెయిమ్స్ అన్ని కూటమి ప్రభుత్వం రిలీజ్ చేయాలని వినతి పత్రాలు ఇచ్చినా ప్రభుత్వంలో చలనం రాలేదన్నారు. చంద్రబాబు నాయుడు, లోకేష్, పవన్ కళ్యాణ్ ఎన్నికల్లో హామీ ఇచ్చారు. మేము అధికారంలోకి వస్తానే మీ సంక్షేమ బోర్డు కొనసాగిస్తామని ఇసుక సక్రమంగా అమలు చేస్తామని రిలీజ్ చేస్తామని పట్టణ మండల ప్రాంతాల్లో నివసించే భవన నిర్మాణ కార్మికులకు రెండు సెంట్లు ఇంటి స్థలాలు ఇస్తామని అనేక రకాలైనటువంటి వాగ్దానాలు చేసినారు కానీ ఇంతవరకు ఏ ఒక్క హామీ కూడా నిలబెట్టుకోక భవన నిర్మాణ కార్మికుల ఆవేదన గురవుతున్నారన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి చొరవ తీసుకొని భవన నిర్మాణ కార్మికులకు ఉపాధి కల్పించే దిశగా అడుగులు వేయాలని ఇతర రాష్ట్రాలు మాదిరిగా మన రాష్ట్రంలో కూడా 55 సంవత్సరాలు నిండిన కార్మికుడికి పెన్షన్ ఇవ్వాలని అలాగే 2014లో టిడిపి ప్రభుత్వ హయాంలోనే కార్మికులు అందరికీ పనిముట్లు అందజేశారు. అవి ఇంకా లేబర్ ఆఫీసులో కొన్ని మిగిలిపోయి ఉన్నాయి. ఇప్పుడు మళ్ళీ టిడిపి అధికారంలోకి వచ్చింది వెంటనే ముఖ్యమంత్రి చొరవ తీసుకొని ఆ పనిముట్లన్నీ రిజిస్టర్ చేసుకున్న కార్మికులకు అందజేయాలని కోరుతున్నామన్నారు. ఏఐటీయూసీ ఆధ్వర్యంలో అన్ని మండల కేంద్రాల్లో ధర్నా చేసి ఈనెల 11వ తేదీన చలో కలెక్టర్ కార్యాలయం నిర్వహించి నిరసన తెలియజేస్తున్నామని, లేనిపక్షంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో భవిష్యత్తు కార్యాచరణ రూపొందించి అన్ని కార్మిక సంఘాల కలుపుకొని చలో అసెంబ్లీ కార్యక్రమం చేపడతామని ఈ ప్రభుత్వానికి హెచ్చరికనిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ మెంబర్ మహేష్ బాబు ఏఐటీయుసి నియోజకవర్గం కార్యదర్శి ఎస్ చంద్రబాబు జిల్లా సహాయ కార్యదర్శి పురుషోత్తమ రెడ్డి భవన నిర్మాణ కార్మికులు కే బాబు దాము వెంకటేష్ చిరంజీవి మేరీ కస్తూరి అమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా దొరస్వామి నాయుడు జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-కుప్పం: విద్యసంస్థలను స్థాపించి, అనేక మంది విద్యార్థులను భావి భారత పౌరులుగా, నాయకులుగా, వైద్యులుగా తీర్చి దిద్ది అనేక మందికి తమ యొక్క సంస్థలలో ఉద్యోగ అవకాశాలు కల్పించి ఎమ్మెల్సీగా పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి కృషి చేసిన పిఇఎస్ విద్యాసంస్థల వ్యవస్థాపక అధ్యక్షులు, కర్ణాటక ప్రభుత్వ విద్య సలహాదారు డా. ఎం.ఆర్.దొరస్వామి నాయుడు జన్మదిన వేడుకను కుప్పం పి ఇ ఎస్ ఆసుపత్రి నందు వైభవంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రి నందు రోగులకు పాలు, పండ్లు, బ్రెడ్, అందజేశారు. అలాగే కుప్పం నందు గల డెఫ్ అండ్ డం స్కూల్ నందు విద్యార్థులకు పాలు పండ్లు మరియు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డా.దొరస్వామి నాయుడు స్ఫూర్తితో ఆసుపత్రి సిబ్బంది సేవాదృక్పథంతో పలువురు రక్తదానం చేసారు. ఈ సందర్భంగా డీన్ మరియు ప్రిన్సిపాల్ డా. కృష్ణా రావు, వైస్ ప్రిన్సిపాల్ డా.హరీష్ కుమార్, మెడికల్ సూపరింటెండెంట్ డా. సుబ్రమణ్య, అసిస్టెంట్ మెడికల్ సూపరింటెండెంట్లు డా.మోహన్ రూప, డా. శ్రీధర్, ఎచ్ ఆర్ మేనేజర్ రాజ్ కుమార్, అడ్మిన్ ఎక్సిక్యూటివ్ అభిలాష్ మరియు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

హిందూ జాగరణ సమితి అధ్యక్ష కార్యదర్శుల ఏకగ్రీవ ఎన్నిక

విశాలాంధ్ర-పుంగనూరు: పట్టణంలోని కొత్త ఇండ్లులో గల షిరిడి సాయిబాబా ధ్యాన కళ్యాణ మండపం నందు గురువారం రోజున హిందూ జాగరణ సమితి సభ్యులు సమావేశం కావడం జరిగింది. ఈ సమావేశంలో హిందూ జాగరణ సమితి అధ్యక్షులుగా పరమేష్ ఉపాధ్యక్షులుగా గంగాధర్ ప్రధాన కార్యదర్శిగా హరీష్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శి మాట్లాడుతూ మాపై నమ్మకంతో మమ్మల్ని ఎన్నుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. హిందూ జాగరణ సమితి సభ్యుల నమ్మకాన్ని అమ్ము చేయకుండా హిందూ జాగరణ సమితి కోసం శక్తివంచన లేకుండా పని చేస్తామని వారు తెలియజేశారు. హిందువుల మనోభావాలను హిందూ దేవాలయాలను కాపాడడం కోసం ఎంత కష్టమైనా పని చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో హిందూ జాగరణ సమితి సభ్యులు త్రిమూర్తి రెడ్డి హేమంత్ రాయల్ తదితరులు పాల్గొన్నారు.

వీఆర్ఓ రవిచంద్ర నాయుడుకు ఘన సన్మానం

విశాలాంధ్ర-పెళ్లకూరు: మండలంలోని రెవెన్యూ కార్యాలయము నందు గురువారం చెంబెడు నుండి బదిలీ అయి వెళ్తున్న వీఆర్ఓ రవిచంద్ర నాయుడును ఎమ్మార్వో ద్వారకానాథ్ రెడ్డి, వీఆర్వోలు, తోటి సిబ్బంది శాలువాలు కప్పి, పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. చెంబెడుతో పాటు బంగారం పేట, మరి కొన్ని గ్రామాలలో రైతులకు అందుబాటులో ఉండి తనదైన శైలిలో తన వృత్తి ధర్మాన్ని నిర్వహించి శభాష్ అనిపించుకున్నాడు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ ఇలాంటి వీఆర్ఓ బదిలీ అయి వేరే ప్రాంతానికి వెళ్లడం మనకు చాలా బాధాకరంగా, ఉందని ఈయన ఎప్పుడు తన తోటి సిబ్బందికి సహకరిస్తూ ఉన్నతంగా వ్యవహరిస్తూ, రైతులకు అందుబాటులో ఉన్న వ్యక్తి, కానీ ఉద్యోగరీత్యా బదిలీ అనేది మనకు తప్పని విషయం, వీఆర్వోలు అందరూ తన వృత్తి ధర్మాన్ని సక్రమంగా పాటించి రైతులకు ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ యువరాజ్, బుదనం రమేష్, సుధాకర్, మోబినా, వీఆర్వోలు, సిబ్బంది పాల్గొన్నారు.

ఏఐఎస్ఎఫ్ పుంగనూరు నియోజకవర్గ నూతన కార్యవర్గం ఎన్నిక

అధ్యక్ష కార్యదర్శులుగా సోము, గిరీష్

విశాలాంధ్ర-పుంగనూరు: పుంగనూరు పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ నూతన కార్యవర్గం ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐఎస్ఎఫ్ చిత్తూరు జిల్లా కన్వీనర్ ప్రవీణ్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఇంటర్మీడియట్ చదువుతున్నటువంటి విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దూర ప్రాంతం నుంచి వస్తున్నటువంటి విద్యార్థులు పొద్దున్నే 6 7 గంటల సమయంలోనే ఇంటి దగ్గర నుంచి బయలుదేరాల్సిన పరిస్థితి నెలకొన్నది. ఆ సమయంలో ఇంటిదగ్గర భోజనం తయారు చేయడం కష్టంగా ఉండడంతో విద్యార్థులు అలానే వచ్చేయడం వల్ల మధ్యాహ్నం పూటలా పస్తులు ఉండవలసి వస్తున్నది. కావున ప్రభుత్వం చొరవ తీసుకుని మధ్యాహ్నం భోజన పథకం అమలు చేసి విద్యార్థుల ఆకలి కేకలను తీర్చాలని ఈ సందర్భంగా డిమాండ్ చేస్తున్నామని ఆయన అన్నారు. పెండింగ్లో ఉన్నటువంటి విద్యా దీవెన వసతి దీవెన స్కాలర్షిప్ డబ్బులను వెంటనే విడుదల చేసి విద్యార్థులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా వారి పరీక్షలను యధావిధిగా రాసుకునే విధంగా ప్రభుత్వం చొరవ తీసుకోవాలన్నారు. అనంతరం పుంగనూరు నియోజకవర్గ కార్యవర్గం ఏర్పాటు చేసుకోవడం జరిగింది. గతంలో పుంగనూరు నియోజకవర్గ కార్యదర్శిగా ఉన్న మున్నాను రిలీవ్ చేస్తూ నూతనంగా అధ్యక్ష కార్యదర్శులుగా సోము గిరీష్‌లను సహాయ కార్యదర్శిగా సిద్దిక్ మహేష్ లను ఉపాధ్యక్షులుగా గణేష్ అజయ్ మన్సూర్లను కోశాధికారిగా దిల్దార్ లేడీ కన్వీనర్లుగా శిరీష శ్రావణి సువర్ణ పల్లవి రమ్యశ్రీ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు సంజయ్ పుంగనూరు నియోజకవర్గ మాజీ నాయకులు మున్నా పాల్గొన్నారు.

ముక్కంటీశ్వరుని సేవలో టిటిడి ధర్మకర్తల మండలి సభ్యులు నన్నూరి నర్సిరెడ్డి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ముక్కంటీశ్వరస్వామి వారిని టిటిడి ధర్మకర్తల మండలి సభ్యులు నన్నూరి నర్సిరెడ్డి బుధవారం దర్శించుకున్నారు. శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీ శ్వరుని దర్శనార్థం శ్రీకాళహస్తీశ్వరాలయంకు విచ్చేసిన టిటిడి ధర్మకర్తల మండల సభ్యులు నన్నూరు నర్సిరెడ్డికి టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డివారి గురవారెడ్డి ఆధ్వర్యంలో పలువురు నాయకులతో కలిసి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆలయ అధికారులు స్వామి అమ్మవార్లను దర్శనం ఏర్పాటుచేసి వేద పండితులు నర్సిరెడ్డి దంపతుల కుటుంబ సభ్యులను ఆశీ ర్వదించారు. దర్శనం అనంతరం నాయకులు కలిసి మెమెంటో అందించి, శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డివారి గురవారెడ్డి తోపాటు రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి బ్రహ్మం చౌదరి, మాజీ టీఎన్ఎస్ఎఫ్ నాయకులు డాక్టర్ హరికృష్ణ, ఆనంద్ గౌడ్, స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు ఈశ్వర్ రెడ్డి, రామకృష్ణ యాదవ్, దుర్గ ప్రసాద్, మునయ్య, వినయ్, రాఘవులు యాదవ్, శ్రీనివాస్ నాయుడు, బాలాజీ రెడ్డి, ఖాదర్, ఆలయ అధికారులు పాల్గొన్నారు.

చెవిరెడ్డి మీరు అవినీతి చేయలేదని ప్రమాణం చేయగలవా?

చెవిరెడ్డి అవినీతి పరుడని ప్రమాణం చేసిన టీడీపీ నేతలు

విశాలాంధ్ర-చంద్రగిరి: చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అవినీతి చేయలేదని శ్రీనివాసమంగాపురంలోని కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయం వద్ద ప్రమాణం చేయగలవా అంటూ చంద్రగిరి టీడీపీ నేతలు ప్రశ్నించారు. గురువారం శ్రీనివాసమంగాపురంలో కల్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయం వద్ద మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అవినీతి పరుడని ప్రమాణం చేయడానికి చంద్రగిరి మండల టీడీపీ నేతలు వచ్చారు. అయితే టీటీడీ నిబంధనలు ఉండటంతో అక్కడ అధికారులు ప్రమాణం చేయడానికి అనుమతి ఇవ్వలేదు, దీంతో కల్యాణ వెంకన్న ఆలయం పక్కనే ఉన్న వినాయకస్వామి ఆలయం వద్ద చెవిరెడ్డి అవినీతి పరుడని టీడీపీ నేతలు ప్రమాణం చేసారు. అనంతరం టీడీపీ అనుబంధ విభాగం టీఎన్టీయూసీ రాష్ట్ర నాయకుడు మొక్కల కుమారరాజారెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక గత ఐదు నెలలుగా ప్రస్తుత ఎమ్మెల్యే పులివర్తి నాని, టీడీపీ నేతలుపైన తప్పుడు అవినీతి ఆరోపణలు చేస్తున్నాడని, అంతేకాకుండా చెవిరెడ్డి ఆర్థిక బలంతో తన పార్టీ పత్రికలో, సోషల్ మీడియాలో తప్పుడు కథనాలు వ్రాయిస్తున్నాడని తెలిపారు. టీడీపీ నేతలు, కార్యకర్తలు, ఎమ్మెల్యే పులివర్తి నానిలను, తెలుగు దేశం పార్టీనీ నైతికంగా దెబ్బతీయాలనే ఉద్దేశంతో చంద్రగిరి నియోజకవర్గ ప్రజలను తప్పుదోవ పట్టించడానికి, దుష్ప్రచారం చేస్తున్నాడని అన్నారు. చెవిరెడ్డి, అతని కుటుంబ సభ్యులు గానీ ఇసుక మాఫియా, గ్రావెల్, భూకబ్జాలకు పాల్పడి, వందల కోట్లు సంపాదించిన విషయం చంద్రగిరి నియోజకవర్గ ప్రజలకు తెలుసన్నారు. అయితే చెవిరెడ్డి అవినీతి చేయలేదని ముందు ప్రమాణం చేసిన తరువాతే, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, శాశన సభ్యులు పులివర్తి నాని పైన అవినీతి ఆరోపణలు చేసే హక్కు ఉంటుందని తెలిపారు. చెవిరెడ్డికి దైవభక్తి ఉంది కనుక శ్రీనివాస మంగాపురంలోగానీ, తుమ్మలగుంటలో గానీ కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయం వద్దగానీ అవినీతి చేయలేదని ప్రమాణం చేయగలవా అని ప్రశ్నించారు. అదే టీడీపీ నేతలు వచ్చి చెవిరెడ్డి అవినీతి పరుడని తుమ్మలగుంటలో ప్రమాణం చేయడానికి సిద్ధమన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మొక్కల కుమార్ రాజారెడ్డి, వీరంగారి రమేష్ రెడ్డి, వలపల, గౌస్ బాషా, మొక్కల చంద్రశేఖర్ రెడ్డి, ధనంజయ రెడ్డి, గురుమూర్తి రెడ్డి, వినోద్ రెడ్డి, ఎజి పల్లి బాల, సునీల్, ఎల్లయ్య, వినోద్ రెడ్డి కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా మాజీ జడ్పీటీసీ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-రామకుప్పం: తెలుగు దేశం పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు మాజీ జడ్పీటీసీ సభ్యులు మునస్వామి జన్మదిన వేడుకలను ఆపార్టీ నాయకులు కార్యకర్తలు గురువారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో భారీ కేక్ కట్‌చేసి ఒకరికొకరు పంచుకుని సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పంచి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సంబరాలు కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఆనంద రెట్టి మరియు మాజీ మండల అధ్యక్షుడు ఆంజనేయ రెడ్డి సీతాపతి చిన్నికృష్ణ చలపతి మహమ్మద్ రఫీ విజయ్ కుమార్ రెడ్డి రామకృష్ణప్ప మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మానవాళికి సోషలిజమే శరణ్యం

విశాలాంధ్ర-పుత్తూరు టౌన్: పుత్తూరు అంబేద్కర్ భవన్‌లో కె.మురగారెడ్డి అధ్యక్షతన జరిగిన రష్యా సోషలిస్టు విప్లవ దినోత్సవం మరియు లెనిన్ శత వర్ధంతి సందర్భంగా జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కే కుమార్ రెడ్డి ప్రపంచానికి సోషలిజం మాత్రమే ప్రజా విముక్తికి శరణమని తెలియజేశారు. దోపిడీ పీడన లేని సర్వ మానవ సమానత్వం కోసం అత్యున్నత మాన విలువలను ప్రతిష్టించిన సోషలిస్టు విప్లవం విజయవంతమై 107 సంవత్సరాల అయిన సందర్భంగా పుత్తూరు పట్టణంలో అంబేద్కర్ భవన్‌లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం ఎంతో సంతోషమని ప్రకటించారు. దోపిడీ శక్తుల యొక్క కుట్రల వల్ల కమ్యూనిస్టు ఉద్యమంలో వచ్చిన అవకాశం వల్ల మళ్లీ పెట్టుబడిదారీ విధానం వచ్చిన నేటికీ ప్రపంచానికి మార్గదర్శకంగానూ అత్యున్నత విలువలు కలిగినది గానూ సోషలిజం మాత్రమే ఉన్నదన్నారు. ఈ సోషలిజం నిర్మాణంలో లెనిన్ పాత్ర చాలా గొప్పదని కొనయాడారు. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు పాటూరి వెంకటరత్నం మాట్లాడుతూ ప్రజలందరికీ విద్య వైద్యం ఉద్యోగం లాంటి ప్రాథమిక అవసరాలను తీర్చి ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిన సోవియట్ రష్యా ఎంతో ఆదర్శమని తెలియజేశారు. లెనిన్ స్ఫూర్తితో భారతదేశంలో కూడా సోషలిస్టు ప్రభుత్వాన్ని తెచ్చుకోవడానికి ప్రజలందరూ ముందుకు రావాలని పిలుపునిచ్చాడు. ఈ కార్యక్రమంలో నాయకులు జబ్బర్ నీలమ్మ మరియు చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హత్యాయత్నం కేసులో నిందితుడు అరెస్టు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: హత్యాయత్నం కేసులో మునికుమార్ అలియాస్ పిచ్చి ముని (35) అనే నిందితుని అరెస్టు చేసినట్లు శ్రీకాళహస్తి 1వ పట్టణ సీఐ డి.గోపి చెప్పారు. ఈ మేరకు ఆయన గురువారం మీడియాతో మాట్లాడారు. ఈ నెల 4వ తేదీ వేకువ జామున 4 గంటల ప్రాంతంలో శ్రీకాళహస్తి పట్టణంలోని జెట్టిపాళెం వీధిలో సతీష్ అనే వ్యక్తితో పాటు ఆయన కుటుంబ సభ్యులు ఇద్దరిపై మునికుమార్ హత్యాయత్నానికి పాల్పడ్డారన్నారు. ఈ నేపథ్యంలో మునికుమార్ ను శ్రీకాళహస్తి పట్టణం సన్నిధివీధిలో గల టూరిజం బస్టాండ్ వద్ద అరెస్టు చేశామన్నారు. అతని వద్ద నుంచి నేరానికి ఉపయోగించిన కత్తి, ఆటోను స్వాధీనం చేసుకున్నామన్నారు. ఇతడు చేసిన దాడిలో సతీష్ కుమార్ ఏ సతీష్, అతని భార్య కీర్తన, అతని మామ గణేశ్ గాయపడ్డారన్నారు. మునికుమార్‌ను న్యాయస్థానంలో హాజరు పరచగా అతనిని రిమాండుకు పంపారని సీఐ గోపి తెలిపారు.

సోమలలో క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమం

విశాలాంధ్ర-సోమల: సోమల మండలం సోమల ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వారు ప్రభుత్వ ఆదేశాల మేరకు డా. జయసింహ, డా. ప్రదీప్ కుమార్ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ క్రమంలో వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు క్యాన్సర్‌పై అందరికి అవగాహన కల్పించాలని అధికారులు కు ఆదేశాలు. ఈ ఆదేశాల మేరకు గుర్తించిన వైద్యశాల సిబ్బంది గ్రామంలో ప్రతి ఇంటిని సందర్శించి ఆ ఇంటిలో గల మహిళలు కు వారి ఆరోగ్య సమస్యలు గురించి వివరాల ను సేకరించాలని ఆదేశాలు. అందులో అనుమానమ్ ఎవరికైనా కలిగిన అలాంటి వారిని గుర్తించి తిరుపతి రుయా వైద్యశాల కు పంపాలని తెలిపారు. అక్కడ వైద్య పరీక్షలలో క్యాన్సర్ నిర్ధారణ జరిగిన అటువంటి వారిని ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తో వైద్యసేవలు అందజేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ.ఎన్.ఎం.లు, స్టాఫ్ నర్సులు, ఆశ కార్యకర్తలు సిబ్బంది పాల్గొన్నారు.

వాహన దారులను తనిఖీ చేసిన సీఐ

విశాలాంధ్ర-పెళ్లకూరు: మండలంలోని పెన్నేపల్లి గ్రామం వద్ద ఎన్.హెచ్ హైవే దగ్గర ఉన్న పెట్రోల్ బంక్ సమీపంలో నాయుడుపేట రూరల్ సీఐ సంగమేశ్వర రావు ఆధ్వర్యంలో ద్విచక్ర వాహన దారులకు సూచనలు, సలహాలు ఇచ్చారు. వాహనాలను ఆపి వాటి సంబంధించిన ఆర్‌సి డ్రైవింగ్ లైసెన్స్ మొదలైన అన్ని పత్రాలను పరిశీలించారు. వాహనదారులు హెల్మెట్‌ను తప్పకుండా ధరించాలని, అతివేగంగా వాహనాలను నడపకుండా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, మీరు వేగంగా వెళ్లేముందు మీ మీద ఆధారపడిన కుటుంబము కుటుంబ సభ్యులు ఉన్నారని మీ బాధ్యతలను మరవకుండా బాధ్యతాయుతంగా బాధ్యత కలిగిన పౌరుల్లాగా మెలిగి ప్రమాదాలను అరికట్టడానికి సహకరించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై నాగరాజ్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటు హర్షణీయం

ఎమ్మెల్యే బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: రేణిగుంట మండలం తూకివాకం వద్ద రూ. 77 కోట్లతో విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు వర్చువల్ గా భూమి పూజ చేయడం హర్షణీయమని శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఆంధ్రప్రదేశ్ కరెంట్ కష్టాలు తీర్చడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు ముందడుగు వేశారన్నారు. ప్రజా రాజధాని అమరావతికి నిరంతరం విద్యుత్ సరఫరా చేసే విధంగా సబ్ స్టేషన్ కు భూమి పూజ చేశారన్నారు. ఇందులో భాగంగా వర్చువల్ గా రేణిగుంట మండలం తూకివాకం గ్రామంలో రూ. 77 కోట్లతో సబ్ స్టేషన్ శంకుస్థాపన చేశారన్నారు. ఇందుకు ముఖ్యమంత్రి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేశారు.

నలుగురు గంజాయి స్మగ్లర్లు అరెస్ట్

విశాలాంధ్ర-తడ: తమిళనాడు కర్ణాటక రాష్ట్రాలకు చెందిన నలుగురు అంతర్రాష్ట్ర గంజాయి స్మగ్లర్లను 20.8 కేజీల గంజాయినీ ఒక సెల్ ఫోన్‌ను గురు వారం తడ పోలీసులు పట్టుకున్నారు. సూళ్లూరు పేట సిఐ మురళీకృష్ణ సమాచారం మేరకు జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు ఆదేశాల మేరకు అడిషనల్ సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ కే.మనోహర్ ఆచారి సూచనల మేరకు నాయుడుపేట డిఎస్పి చెంచు బాబు పర్యవేక్షణలో సిఐ మురళీకృష్ణ తడ ఎస్ఐ కొండప్ప నాయుడుకి రాబడిన సమాచారం మేరకు తడ పోలీస్ సిబ్బంది సహకారంతో శ్రీ సిటీ జీరో పాయింట్ వద్ద వివిధ రకాల బ్యాగులలో గంజాయిని చెన్నైకి తరలించేందుకు సిద్ధంగా ఉన్న నలుగురు యువకులను అదుపులో తీసుకొని విచారించగా సుమారు మూడు లక్షల రూపాయల విలువగల 20.8 కేజీల గంజాయిని ఒక సెల్ ఫోన్ ను స్వాధీన పరుచుకుని కేసు నమోదు చేయడమైనదని పట్టుబడిన వారిలో తమిళనాడు గాంధీ పురానికి చెందిన కాంచీపురం జిల్లా కి చెందిన దేవరాజ్ అదే జిల్లాకు చెందిన నరేష్, తిరువల్లూరు జిల్లాకు చెందిన హరిహరన్ మార్శన్, కర్ణాటక రాష్ట్రం బెంగళూరు కెఆర్ పురానికి చెందిన నారాయణన్ అరెస్టు చేసినట్లు సిఐ మురళీకృష్ణ పేర్కొన్నారు. ముద్దాయిని పట్టుకుని ప్రతిభ కనబరిచిన సూళ్లూరుపేట సిఐ మురళీకృష్ణ తడ ఎస్సై కొండపనాయుడు పోలీసు సిబ్బందినీ అభినందించి రిమోట్ రోల్ కొరకు ఉన్నతాధికారులకు పంపడమైనది.

నారా బ్రాహ్మణిని మర్యాదపూర్వకంగా కలసిన డా. సురేష్ బాబు

విశాలాంధ్ర-కుప్పం: కుప్పం పర్యటనకు విచ్చేసిన నారా బ్రాహ్మణిని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ, కుప్పం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ విస్తరణ కమిటీ కన్వీనర్ డా. సురేష్ బాబు మర్యాదపూర్వకంగా కలిశారు. ఆమెను పుష్ప గుచ్ఛెముతో ఆహ్వానించారు. ఆమె కుప్పం నియోజకవర్గం రావడం పట్ల డా. సురేష్ బాబు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఎపిఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నం పాల్గొన్నారు.

స్కూటర్‌ను ఢీకొన్న ఆర్టీసీ బస్సు.. ఒకరికి తీవ్ర గాయాలు

మానవత్వం చాటుకున్న చంద్రగిరి పోలీస్ కానిస్టేబుల్ చిరంజీవి



విశాలాంధ్ర-చంద్రగిరి: మండలంలోని కళ్యాణి డ్యాం తిరుపతి - భాకరాపేట రోడ్డు మలుపు వద్ద గురువారం ఉదయం ఏపీఎస్ఆర్టీసీ బస్సు స్కూటర్‌ను ఢీకొన్న రోడ్డు ప్రమాదంలో స్కూటరిస్టు గోపికి తీవ్ర గాయాలయ్యాయి. గురువారం ఉదయం చిన్నగొట్టుగలు మండలం చెట్టేవారి పాలెంకు చెందిన గోపి, భాకరాపేట నుండి తిరుపతికి వెళుతున్న సమయంలో తిరుపతి నుండి పీలేరుకు వెళ్తున్న పల్లెవెలుగు ఆర్టీసీ బస్సు కళ్యాణి డ్యాం మలుపు వద్ద ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో గోపి కుడికాలు, కుడి చేతికి తీవ్రగాయాలయ్యాయి. దీంతో అతను రోడ్డు మీద సొమ్మసిల్లి పడిపోయాడు. ఆ సమయంలో విధులు ముగించుకొని ఆ రోడ్డు మార్గంలో ఇంటికి వెళ్తున్న చంద్రగిరి పోలీస్ కానిస్టేబుల్ చిరంజీవి రోడ్డు ప్రమాదాన్ని గమనించి, వెంటనే చంద్రగిరి పోలీస్ ఉన్నతాధికారులకు సమాచారం అందించారు. 108 అంబులెన్స్ అందుబాటులో లేకపోవడంతో గాయపడిన గోపీని మెరుగైన చికిత్స కోసం ఆటోలో తిరుపతి ఆసుపత్రికి తరలించారు. గోపి, తిరుపతి, అమర్ రాజా ఫ్యాక్టరీలో పనిచేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అనిత తెలిపారు.

ఉల్లాస్‌తో నిరక్షరాస్యలను అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలి

వాలంటీర్ టీచర్ల శిక్షణ కార్యక్రమంలో ఎంపీడీవో చంద్రశేఖర్

విశాలాంధ్ర-సత్యవేడు: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న నవభారత్ ఉల్లాస్ కార్యక్రమంలో నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని సత్యవేడు ఎంపీడీవో చంద్రశేఖర్ కోరారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో ఉల్లాస్ కార్యక్రమంపై స్వచ్ఛంద వాలంటీర్ టీచర్లకు శిక్షణా కార్యక్రమానికి ఆయన అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా ఎంఈఓ రవి, ఎంఈఓ ఉష, వెలుగు ఏపిఎం డాక్టర్ డాంగే యాదవ్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీడీవో చంద్రశేఖర్ మాట్లాడుతూ నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా మార్చాలన్న ఉద్దేశంతో ఉల్లాస్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. ఇదివరకే వయోజన విద్య,సాక్షర భారత్ వంటి కార్యక్రమాలు కూడా అమలు జరిగిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ప్రధానంగా అక్షరాలను నేర్పించడంతోపాటు బొమ్మలు ద్వారా అక్షరాలను, అంకెలను గుర్తించడం వంటివి ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం ఉన్నారు. ఇందులో బాగానే మండలంలో 45 నవభారత్ ఉల్లాస కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్టు పేర్కొన్నారు. ప్రతి కేంద్రంలోనూ పదిమంది నిరక్షరాశులకు వాలంటీర్ టీచర్ల ద్వారా అక్షరాలు నేర్పించడం జరుగుతుందన్నారు. వెలుగు ఏపీఎం డాక్టర్ డాంగే యాదవ్ మాట్లాడుతూ ఉల్లాస వయోజన విద్య కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిన బాధ్యత వాలంటీర్ టీచర్లపై ఉందన్నారు. సేవా దృక్పథంతో నిరక్షరాశులకు అక్షరాలు నేర్పాలన్నారు. ప్రధానంగా వయసు 15 సంవత్సరాలు పైబడిన నిరక్షరాస్యులు అందరికీ ఉల్లాస్ కార్యక్రమం వర్తిస్తుందన్నారు. దీంతోపాటు డిజిటల్ విద్య, ఆరోగ్య సంరక్షణ, ఆర్థిక అక్షరాస్యత, వాణిజ్య నైపుణ్యాలు తదితర విభాగాలకు సంబంధించిన అంశాలపై కూడా అవగాహన కల్పిస్తారు అన్నారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ బాలాజీ, వెలుగు కోఆర్డినేటర్లు పయని, శివకుమార్, ఐసిడిఎస్ సూపర్వైజర్ చెంచులక్ష్మి, మండల మహిళా సమైక్య అధ్యక్షురాలు కోటీశ్వరి, పలువురు వాలంటీర్ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

తిరుమలలో సనాతన వైదిక ధర్మాన్ని కాపాడాలి

- టిటిడి చైర్మన్‌ను కోరిన మాజీ ఎమ్మెల్యే ఎస్‌సివి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: తిరుమలలో సనాతన వైదిక ధర్మాన్ని కాపాడాలని, సామాన్య భక్తులకు శ్రీవారి దర్శనం కలిపించేందుకు చర్యలు తీసుకోవాలని మాజీ ఎమ్మెల్యే ఎస్సీవీ నాయుడు టిటిడి చైర్మన్, బోర్డు సభ్యులను కోరారు. టిటిడి చైర్మన్‌గా నూతనంగా నియమితులైన బి.ఆర్ నాయుడు అలాగే టిటిడి బోర్డు సభ్యులు జ్యోతల నెహ్రూలను మాజీ ఎమ్మెల్యే ఎస్సీవీ నాయుడులను తిరుమలలో మాజీ ఎమ్మెల్యే ఎస్సీవీ నాయుడు ఆధ్వర్యంలో టిడిపి నాయకులు తిరుమలలో మర్యాదపూర్వకంగా కలిసి సన్మానం చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ఎస్సీవీ నాయుడు మాట్లాడుతూ సనాతన వైదిక ధర్మాన్ని కాపాడాలని, సామాన్య భక్తులకు శ్రీవారి దర్శనం కలిపించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి తిరుపతి పార్లమెంట్ రైతు ఉపాధ్యక్షులు తక్కలపాటి ప్రకాష్ నాయుడు, గోగినేని భాస్కర్ నాయుడు, గోగినేని సురేష్ నాయుడులు మర్యాదపూర్వకంగా కలిసి వారిని ఘనంగా సన్మానించారు.

చిరుత దాడిలో పాడి ఆవు మృతి

విశాలాంధ్ర-చౌడేపల్లి: చిరుతదారిలో పాడి ఆవు మృతి చెందిన సంఘటన గురువారం చౌడేపల్లి మండలంలో చోటు చేసుకుంది బాధిత రైతు కథనం మేరకు... మండలంలోని పందిళ్ళపల్లి పంచాయతీ చుక్కావారి పల్లికి చెందిన నాగరాజుకు పాడి ఆవులు ఉన్నాయి వాటిని గురువారం సమీపంలోని మరుగుమలై అడవిలోని కాసేవుల వంక వద్దకు మేత కోసం తరలించారు అక్కడ ఆవులు వేస్తుండగా ఓ చిరుత మందపై దాడి చేసింది ఈ దాడిలో పాడి ఆవు మృతి చెందింది పాడావు విలువ దాదాపు రూ 80వేలు చేస్తుందని రైతు తెలిపాడు పాడి పరిశ్రమపై ఆధారపడి జీవిస్తున్న రైతు ఆవును చిరుత బలిగొనడంతో అతని ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు అదేవిధంగా అడవి జంతువుల నుంచి పాడి పరిశ్రమను రక్షించాలని రైతులు కోరుతున్నారు.

స్కౌట్స్ అండ్ గైడ్స్ ఫౌండేషన్ డే మరియు ఫ్లాగ్ డే

విశాలాంధ్ర-పుత్తూరు: పుత్తూరు సందర్భంగా వివిధ జడ్పీ హైస్కూల్ స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు భారీ ర్యాలీని నిర్వహించారు ఆ తర్వాత ఫ్లాగ్ డే సెలబ్రేషన్‌ని జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పుత్తూరు డిఎస్పి పాల్గొని విద్యార్థి దాస నుండి విద్యార్థినులు ఉన్నత స్థాయికి మంచి అవకాశం అని ఇది ప్రతి విద్యార్థి మంచి డిసిప్లిన్ కి మారుపేరు స్కౌట్స్ అండ్ గైడ్స్ అయినా తెలియపరుచారు ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్గనైజింగ్ కమిషనర్ ఏ వెంకటేశ్వర్లు గైడ్ కెప్టెన్ సుకన్య, గైడ్ లీడర్ జోష్ణ, కావ్య, యువశ్రీ, కవిత, స్కౌట్ లీడర్ మహీధర్ తదితరులు పాల్గొన్నారు.

నాటు సారా స్థావరాలపై దాడులు

విశాలాంధ్ర-గుడిపాల: గుడిపాల మండలంలోని ఎస్ఐ రామ్మోహన్ కి అందిన సమాచారం మేరకు ఈరోజు రాసిన పల్లి గ్రామం సరిహద్దుల్లో అటవీ ప్రాంతంలో తమ సిబ్బందితో కలిసి వెళ్లి దాడులు చేయగా సారా తయారీకి సిద్ధంగా ఉన్న 400 లీటర్ల సారా ఊటను ధ్వంసం చేశారు, ఈ నేపథ్యంలో ఎస్ఐ రామ్మోహన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నాటు సారా, గంజా, అంతర్రాష్ట్ర ముద్యాల పై కఠిన చర్యలు అమలు చేయబోతుందని, నాటు సారా తయారు చేస్తున్న వారిపై దాడులు ముమ్మరంగా జరపుతామని, వాళ్ళ వైఖరి మార్చుకోకపోతే కఠినమైన చర్యలు, పీడియార్ తీసుకుంటామని విన్నవిచ్చారు, ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

హద్దులు దాటిన వైకాపా సోషల్ మీడియాకు తగిన శాస్తి చేస్తాం

చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్

విశాలాంధ్ర-చిత్తూరు: రాష్ట్రంలో వైకాపా సోషల్ మీడియా హద్దులు దాటి ప్రవర్తిస్తోందని ఇందుకు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ హెచ్చరించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, హోమ్ మంత్రి అనిత మంత్రి నారా లోకేష్, వారి కుటుంబ సభ్యుల పట్ల వైకాపా అనుకూల సోషల్ మీడియా అల్లరి మూకలు వికృతంగా పోస్టులు పెట్టడాన్ని ఎమ్మెల్యే తీవ్రంగా ఖండించారు. రాష్ట్ర ప్రజల కోసం అహర్నిశలు శ్రమిస్తున్న ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి కుటుంబ సభ్యులే లక్ష్యంగా సభ్య సమాజం తలదించుకునేలా పోస్టులు పెడుతూ వైకాపా నీచ రాజకీయాలకు పాల్పడుతుందన్నారు. వీటన్నిటికీ త్వరలోనే తగిన మూల్యం చెల్లించుకుంటారన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు వైకాపాను చీదరించుకున్నా ఆ పార్టీ వారికి బుద్ధి రాలేదన్నారు. సోషల్ మీడియా సైకోలకు చెక్ పెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకుంటుందన్నారు. పోలీసు శాఖను ప్రక్షాళన చేసి వ్యవస్థను గాడిలో పెట్టేందుకు ముఖ్యమంత్రి మరింత పటిష్ట చర్యలు తీసుకుంటారని, వైకాపా అల్లరి మూకలకు తగిన శాస్తి చేస్తామన్నారు. పోలీసు అధికారులు సోషల్ మీడియా వేదికగా అవాస్తవాలు, అసత్యాలను ప్రచారం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.

హైకోర్టు ఆదేశించినా విధుల్లోకి తీసుకోలేదని సంఘమిత్రాల నిరసన

విశాలాంధ్ర-రొంపిచెర్ల: హైకోర్టు ఆదేశించినా తమ విధుల్లోకి తీసుకోలేదని సంఘమిత్రలు రొంపిచెర్ల శ్రీ శక్తి భవనం ముందు గురువారం నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా సంఘమిత్రాలు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎలాంటి తప్పు లేకుండా తమను అన్యాయంగా తొలగించడంపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశామని తెలిపారు. అయినా న్యాయం జరగలేదని హైకోర్టుకు వెళ్లామని తెలిపారు. కోర్టు ఎలాంటి తప్పు లేకుండా ఎలా తొలగిస్తారని అన్నారు. వారినీ యధా విధంగా విధులలో కొనసాగించాలని అధికారులు ఆదేశించారు. అధికారులు ఆదేశించిన న్యాయం జరగలేదని వాపోయారు. పది రోజులగా కార్యాలయం చుట్టు తిరుగుతున్న కనుకరించడం లేదన్నారు. మండలంలో 14 మంది సంఘమిత్రాలను తొలగించాలని తెలిపారు. సంఘమిత్రాలందరినీ వెంటనే వీధిలోకి తీసుకోవాలని తెలిపారు. లేకుంటే జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంఘమిత్రలు గీత, రష్యా బేగం, ప్రమీల, ఉదయభాను, ధన, సుభ రత్న తదితరులు పాల్గొన్నారు.

నైపుణ్య గణన సర్వేను పక్కాగా నిర్వహించండి

జడ్పీటిసి: నంగా పద్మాజారెడ్డి

విశాలాంధ్ర-పాకాల: త్వరలో నిర్వహించనున్న నైపుణ్య గణన సర్వేను పక్కాగా నిర్వహించాలని పాకాల జడ్పిటిసి నంగా పద్మజా రెడ్డి పేర్కొన్నారు. స్థానిక పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో గురువారం మధ్యాహ్నం ఎంపీడీవో శశిరేఖ అధ్యక్షతన నైపుణ్య గణన సర్వే పై శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి నంగా పద్మజారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు త్వరలో మండలంలో నైపుణ్య గణన సర్వే కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమం ద్వారా పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బందితో కలిసి ప్రతి ఇంటికి వెళ్లి కుటుంబంలో నివసిస్తున్న వారి విద్య ప్రమాణాలు, నైపుణ్య వివరాలను నమోదు చేయాలన్నారు. దీని ద్వారా ప్రజల విద్యా అర్హతలు,నైపుణ్య వివరాలు ప్రభుత్వానికి తెలుస్తాయని తద్వారా ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరడానికి అవకాశాలు కలుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పరిపాలనాధికారి రవిచంద్ర, స్కిల్ డెవలప్మెంట్ సమన్వయకర్త సాయి లక్ష్మి గ్రామ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఉల్లాస్ అడల్ట్ ఎడ్యుకేషన్ శిక్షణా కార్యక్రమం

విశాలాంధ్ర-పెద్దపంజాణి: మండల కేంద్రంలోని వెలుగు సమాఖ్య కార్యాలయంలో ఉల్లాస్ అడల్ట్ ఎడ్యుకేషన్ శిక్షణా కార్యక్రమం జరిగింది. ఎంపిక చేసిన వాలంటీర్లకు వివో లీడర్లకు వెలుగు ఏపీఎం మీరాబాయి వెలుగు సిసిల ఆధ్వర్యంలో శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బాలాజీ పాల్గొన్నారు. స్వయం సహాయక బృందాల సభ్యులకు అన్ని రంగాలలో పరిజ్ఞానాన్ని పెంచేందుకు, నైపుణ్యాభివృద్ధి కోసం ఈ ప్రత్యేక అక్షరాస్యత కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వఆదేశానుసారం చేపడుతున్నట్లు ఎంపీడీవో తెలిపారు. అంకితభావంతో సేవా భావంతో స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన సామాజిక బాధ్యతతో పనిచేసేవాలంటీర్ల సమిష్టి కృషి ద్వారా ఉల్లాస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం సాధ్యపడుతుందని ఏపిఎం, ఎంపీడివో తెలిపారు. వాలంటీర్లు స్వచ్ఛందంగా పని చేయాలని వాలంటీర్లకు తెలిజేయడం జరిగింది. ఇందుకు గాను వాలంటీర్లు స్వచ్ఛందంగా ముందుకు వచ్చారు.

నేడు ఉపాధి పనులపై సామాజిక తనిఖీ

విశాలాంధ్ర-సత్యవేడు: మండలంలో 2023 ఏప్రిల్ నుంచి 2024 మార్చి వరకు ఉపాధి హామీ నిధులతో పూర్తయిన పనులకు సంబంధించిన సామాజిక తనిఖీ బహిరంగ సభ నవంబర్ 8వ తేదీ మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో జరుగుతుందని స్థానిక ఉపాధి హామీ ఏపీవో కృష్ణయ్య పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో డ్రామా పిడి శ్రీనివాస్ ప్రసాద్ అధ్యక్షతన ఏపీడి ప్రేమ కుమార్ పర్యవేక్షణలో బహిరంగ సభ నిర్వహిస్తామన్నారు. మండలంలో ఉపాధి హామీ, పంచాయతీ రాజ్, ఆర్డబ్ల్యూఎస్, హౌసింగ్ శాఖ తదితర శాఖలకు సంబంధించి 14 కోట్ల 26 లక్ష రూపాయల ఉపాధి నిధులను వినియోగించి పూర్తిచేసిన 550 పనులను సామాజిక తనిఖీ బృందం గత రెండు వారాలుగా 28 పంచాయతీలలో క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి నివేదిక సిద్ధం చేశాయన్నారు. ఈ నివేదిక అంశాలను రాష్ట్ర రిసోర్స్ పర్సన్ వెంకయ్య ఆధ్వర్యంలో సంబంధిత డిఆర్పీలు వెల్లడించనున్నట్టు ఆయన వివరించారు. శుక్రవారం ఉదయం 10 గంటలకు సామాజిక తనిఖీ బహిరంగ సభ ప్రారంభం అవుతుందన్నారు.

టిటిడి పాలకమండలి సభ్యులు భానుప్రకాష్‌రెడ్డికి డాక్టర్ చంద్రప్ప శుభాకాంక్షలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: టిటిడి పాలకమండలి సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేసిన భానుప్రకాష్‌రెడ్డికి బిజెపి తిరుపతి జిల్లా అధ్యక్షులు డాక్టర్ చంద్రప్ప శుభాకాంక్షలు తెలిపారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి భాను ప్రకాష్ రెడ్డి తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యులుగా ప్రమాణ స్వీకారంలో తిరుపతి జిల్లా అధ్యక్షులు డాక్టర్ చంద్రప్ప పాల్గొన్నారు. దర్శనానంతరం శ్రీవారి ఆలయం ముంగిట భాను ప్రకాష్ రెడ్డిని దుశ్యాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. వీరితోపాటు బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సన్నారెడ్డి దయాకర్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శిలు కోలా ఆనంద్, ముని సుబ్రమణ్యం, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు కంద్రిగ ఉమా, డాక్టర్ శ్రీహరి, తిరుపతినియోజకవర్గ కన్వీనర్ అజయ్ కుమార్, బిజెపి జిల్లా ప్రధానకార్యదర్శిలు టిడిపి వరప్రసాద్, తంజా మోహన్, పెనుబాల చంద్రశేఖర్, బీడీ బాలాజీ, కార్యదర్శులు మల్ల కుప్పం శేఖర్, డాక్టర్ నరేష్, బిజెపి నాయకులు పొన్నగంటి భాస్కర్, హరి తదితరులు పాల్గొని అభినందనలు తెలియజేశారు.

క్యాన్సర్ పట్ల అవగాహన అవసరం

విశాలాంధ్ర-పుత్తూరు: క్యాన్సర్ వ్యాధి పట్ల అవగాహన అవసరమని క్యాన్సర్లను నియంత్రించ వచ్చని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.చంద్రమౌళి తెలిపారు గురువారం కళాశాలలో జంతు శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో క్యాన్సర్ అవగాహన దినోత్సవం నిర్వహించారు ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ధూమపానం మద్యపానం పొగాకు చెక్కలు నవలడం వంటి వాటికి దూరంగా ఉంటే క్యాన్సర్ మనకు దూరంగా ఉంటుందన్నారు సరైన అవగాహన లేకపోవడం వల్లే భారతదేశంలో పురుషులు ఊపిరితిత్తులు మహిళలు వక్షోజాల క్యాన్సర్ బారిన పడుతున్నట్టు తెలిపారు విద్యార్థులు క్యాన్సర్ వ్యాధి పట్ల అవగాహన పెంచుకోవడం ద్వారా వారు తమ తమ కుటుంబ వ్యక్తులతో పాటు గ్రామ ప్రజలను సైతం ఆ వ్యాధి నుంచి రక్షించుకోవడం సులభం అవుతుందన్నారు కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ వీరయ్య అధ్యాపకులు శాంసన్ రాజు వెంకట కృష్ణయ్య డాక్టర్ షర్మిల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల మధ్య సెల్ టవర్ వద్దని మహిళలు నిరసన

విశాలాంధ్ర-రొంపిచెర్ల: రొంపిచెర్ల గ్రామ పంచాయతీ లోని చిన్న మసీదు వీధిలో ఇళ్ల మధ్య జియో సెల్ టవర్ నిర్మాణం చేపడుతున్నారని మహిళలు గురువారం నిరసన తెలియజేశారు. ఇప్పటికే బీడీ పని చేసుకుని జీవిస్తున్నామని వారు తెలిపారు. దీనికితో తోడు సెల్ టవర్ నిర్మాణం చేపడితే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడే అవకాశం ఉందన్నారు. ఇక్కడ సెల్ టవర్ నిర్మాణం చేయరాదని జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసామని తెలిపారు. అయితే రాత్రికి రాత్రి సెల్ టవర్ నిర్మాణం దౌర్జన్యంగా చేస్తున్నారని వాపోయారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు చొరవ తీసుకొని నిర్మాణం ఆపాలని వారి కోరారు.

తెదేపా సభ్యత్వంపై దృష్టి సారించండి

విశాలాంధ్ర-గుడిపాల: గుడిపాల మండలంలోని తెలుగుదేశం కార్యకర్తలు నాయకులు తెలుగుదేశం కుటుంబ సభ్యులను తెలుగుదేశం పార్టీ సభ్యత్వం పై అవగాహన కల్పించి వంద రూపాయల సభ్యత్వంతో 2024-2026 వరకు ఐదు లక్షల ఇన్సూరెన్స్ గురించి తెలుగుదేశ కుటుంబీకులను చైతన్యపరిచి సభ్యత్వ నమోదుకు కృషి చేయాలని సభ్యత్వ నమోదు అవగాహన లేని వారిని గుడిపాల మీసేవ నందు కేవలం 100 రూపాయలతో ఎటువంటి అదనపు చార్జీలు లేకుండా సభ్యత్వం నమోదు చేసుకోగలరని తెదేపా మండల అధ్యక్షుడు చలి చీమల సుబ్రహ్మణ్యం నాయుడు ఓ ప్రకటనలో తెలిపారు, సభ్యత్వ నమోదుకు కావాల్సిన పాస్‌పోర్ట్ సైజ్ ఫోటో వోటర్ కార్డుతో గుడిపాల మీ సేవలో సంప్రదించగలరు.

క్యాన్సర్‌పై అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర-రొంపిచెర్ల: రొంపిచెర్ల పురవీధులలో క్యాన్సర్ వ్యాధి పై ఆరోగ్య సిబ్బంది నినాదాలు చేస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు. గురువారం జాతీయ క్యాన్సర్ వ్యాధి దినోత్సవం సందర్భంగా ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ దినేష్ కుమార్ నాయక్ మాట్లాడుతూ క్యాన్సర్ వ్యాధిని గుర్తించడం చాలా కష్టమన్నారు. 30 సంవత్సరాల పైబడిన వారు ఆరు నెలలు ఒక సారి సంవత్సరానికి ఒకసారి క్యాన్సర్ పరీక్షలు చేయించుకోవాలి అన్నారు. అలాగే క్షయ వ్యాధి రాకుండా 60 సంవత్సరాల పైబడిన వారు అడల్ట్ బిసిజి ఇంజక్షన్ వేసుకోవాలన్నారు. ప్రజలు వ్యాధులపై అవగాహన పెంచుకోవాలన్నారు. ఈనెల 14 నుంచి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు స్క్రీన్ నిమ్ పరీక్ష నిర్వహిస్తామని అన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ కాంతమ్మ, సూపర్ వైజర్ పంకజ, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

జాతీయ స్థాయి టెన్నిస్ పోటీలకు ఎంపిక

విశాలాంధ్ర-తొట్టంబేడు: తొట్టంబేడు మండలంలో సచివాలయం సర్వేయరుగా పని చేస్తున్న రాఘవ జాతీయ స్థాయి టెన్నిస్ పోటీలకు ఎంపికయ్యాడు. విజయవాడలో ఈ నెల 6వ తేదీ జరిగిన ఏపీ సివిల్ సర్వీస్ సెల్ టెన్నిస్ టోర్నమెంట్ లో రాఘవ విశేష ప్రతిభ కనబరచడంతో జాతీయ జట్టుకు ఎంపిక చేశారు. ఈ జట్టుకు రాఘవ కెప్టెన్ గా వ్యవహరించనున్నాడు. జాతీయ జట్టుకు ఎంపికైన సచివాలయ సర్వేయరు రాఘవను తహసీల్దారు యు. మధుసూదనరావు, సర్వేయర్ హరినాథ్, సచివాలయ సర్వేయర్లు లోకేష్ తో పాటు పలువురు అభినందించారు.

శాస్త్రోక్తంగా బాలాలయ స్థాపన

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయంలోని అధికారనంది బాలాలయ స్థాపన గురువారం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఇందులో భాగంగా 16కాళ్ల మండపంలో కలశ స్థాపన చేసి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పూర్ణాహుతి కార్యక్రమాన్ని వేద పండితులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఈ మురళీధర్ రెడ్డి, సూపరింటెండెంటు, సీఎస్వో నాగభూషణం యాదవ్, ఆలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

వయోజనలకు విద్యపై అవగాహన

విశాలాంధ్ర-సోమల: విద్యరాని వయోజనలకు విద్యను అందించడం ఒక అద్భుత అవకాశంగా భావించాలని సోమల ఎంపీడీవో నారాయణ పేర్కొన్నారు. బుధవారం ఉదయం సోమల వెలుగు సమావేశ మందిరంలో ఉల్లాస్ కార్యక్రమం నిర్వహించారు. స్థానిక ఎంపీడీవో నారాయణ మాట్లాడుతూ వయోజనులకు విద్యనందించడానికి ఎంపికైన వాలంటీర్లను స్వచ్ఛందంగా సేవ చేయడానికి ముందుకు రావడం ఒక శుభ పరిణామమని ఆయన అన్నారు. మండలంలో స్వయం శాఖ సంఘాలలో 340 మంది చదువు రాని సభ్యులను మొదటి విడతలో గుర్తించడం జరిగిందని వీరందరికీ 31 మార్చ్ 2025 నాటికి చదవడం రాయడం చిన్న చిన్న లెక్కలు చేయడంతో పాటు మొబైల్ ఫోన్ వినియోగంలో శిక్షణ ఇవ్వడానికి ప్రణాళికలు తయారు చేశారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ తరపున ప్రాథమిక పాఠశాల హెచ్ఎం ఎల్లయ్య సీసీ లు గంగోజి వాహిద్ మునిరత్నం హాజరైనారు.

మానవ హక్కుల జిల్లా ఉపాధ్యక్షురాలిగా విజయలక్ష్మి ఎన్నిక

విశాలాంధ్ర-పలమనేరు: జాతీయ మానవ హక్కులు మరియు అవినీతి నిర్మూలన సంస్థ చిత్తూరు జిల్లా ఉపాధ్యక్షురాలుగా విజయలక్ష్మిని ఎన్నిక చేసినట్లు జిల్లా అధ్యక్ష, కార్యదర్శి, డి.వి. మునిరత్నం, శ్రీనివాసులు తెలిపారు. అందులో భాగంగా గురు వారం పలమనేరు పట్టణంలో మానవ హక్కుల కార్యాలయం నందు భూదేవి అధ్యక్షతన జరిగిన సమావేశంలో అందరు సమక్షంలో ఎన్నిక చేయడం ఎన్నికచేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ నాయకులు మణి, పార్థసారథి, గుర్రం సుబ్రహ్మణ్యం, మాట్లాడుతూ ప్రజా సమస్యలపై మానవ హక్కుల సంస్థ నిరంతరం అలుపెరగని పోరాటం చేస్తున్నందువలన కర్ణాటక రాష్ట్రం బెంగళూరుకు చెందిన విజయలక్ష్మి ఆకర్షితురాలై తమతో కలిసి పనిచేయడానికి సంసిద్ధమైందని పేర్కొన్నారు. నూతనంగా ఎన్నికైన విజయలక్ష్మికి వ్యక్తిగత గుర్తింపు కార్డును నాయకులు చేతుల మీదుగా అందచేశారు. జిల్లా ఉపాధ్యక్షురాలు విజయలక్ష్మి మాట్లాడుతూ తన మీద నమ్మకముతో మానవ హక్కుల సంస్థ జిల్లా ఉపాధ్యక్షురాలుగా బాధ్యతను ఇచ్చారని ఆ నమ్మకాన్ని ఒమ్ము చేయకుండా నిస్వార్థముతో, పారదర్శకంగా, బంధు ప్రీతి లేకుండా మానవ హక్కుల నాయకులతో కలిసి ప్రజల కోసం పోరాడతానని తెలిపారు. తనకు 30 సంవత్సరాలు ప్రజాసేవలో అనుభవం ఉందని, అదే తరహాలో మానవ హక్కుల సంస్థ నిబంధనల మేరకు జిల్లా ప్రజలకు మరికొన్ని సేవలు అందిస్తానని ధీమా వ్యక్తం చేశారు. ఈ అవకాశం కల్పించిన జిల్లా, నియోజకవర్గ, మండలాల మానవ హక్కుల నాయకులకు ఆమె ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో, సరస్వతి, ధనమ్మ, నాగార్జున, సాంబశివ, ఆనంద, గంగన్న, గోపాల్ గౌడ్ సుబ్రహ్మణ్యం గురు రాజా, ఓబుల్ రెడ్డి, దాము, నాగరాజుతో పాటు 30 మంది పాల్గొన్నారు

శ్రీకాళహస్తి స్కౌట్ విద్యార్థికి గవర్నరు చేతుల మీదుగా రాజ్యపురస్కార్ సర్టిఫికెట్ ప్రదానం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నరు చేతుల మీదుగా రాజ్యపురస్కార్ సర్టిఫికెట్‌ను శ్రీకాళహస్తి స్కౌట్ విద్యార్థి సి. ఎస్.శ్రీనివాసులు అందుకున్నాడు. భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ 75వ అవతరణ దినోత్సవం సందర్భంగా విజయవాడ లోని భవన్ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి గవర్నరు అబ్దుల్ నజీర్ ముఖ్య అతిథిగా హాజరై రాష్ట్ర వ్యాప్తంగా 10 మంది స్కౌట్స్ విద్యార్థులను ఎంపిక చేసి రాజ్య పురస్కార్ సర్టిఫికెట్లను అందజేశారు. శ్రీకాళహస్తి బాబు అగ్రహారం పురపాలక ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న సి.ఎస్.శ్రీనివాసులును ఉమ్మడి చిత్తూరు జిల్లా నుండి ఎంపిక చేయడంతో గవర్నరు అబ్దుల్ నజీర్ చేతుల మీదుగా సర్టిఫికెట్ అందుకున్నాడు. ఈ కార్యక్రమంలో స్కౌట్స్ రాష్ట్ర ముఖ్య కమీషనర్ విజయ రామరాజు, కార్యదర్శి మేరీ చంద్రిక, శ్రీకాళహస్తికి చెందిన స్కౌట్ మాస్టర్ ఎస్ కె అజారుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి అదృశ్యం

విశాలాంధ్ర-తొట్టంబేడు: తొట్టంబేడు మండలం లింగమనాయుడు పల్లి పంచాయతీ కురవకనేరి గ్రామానికి చెందిన కోగిల ఓసూరయ్య కుమారుడు నందకిషోర్ (12) గురువారం అదృశ్యమయ్యాడు. శ్రీకాళహస్తి పట్టణంలోని వివేకానంద పాఠశాలలో 7వ తరగతి చదువుతున్న నందకిషోర్ గురువారం ఉదయం ఇంటి నుంచి వచ్చి... పాఠశాలలో పుస్తకాల బ్యాగ్ పెట్టి వెళ్లిపోయాడు. దీంతో పాఠశాల యాజమాన్యం తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చారు. తల్లిదండ్రులు కంగారు పడుతూ చుట్టుప్రక్కల వెతికారు. ఆచూకీ లభించక పోవడంతో శ్రీకాళహస్తి 1వ పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

రెండో ఏడాది రాజపురస్కార్ అవార్డుకు ఎంపికైన స్కౌట్ విద్యార్థి శ్రీనివాసులు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: రెండో ఏడాది కూడా శ్రీకాళహస్తి బాబు అగ్రహారం మునిసిపల్ హైస్కూల్ కు చెందిన స్కౌట్ విద్యార్థి శ్రీనివాసులు రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ చేతుల మీదుగా రాజ్యపురస్కార్ సర్టిఫికెట్ అందుకోవడం చాలా సంతోషంగా ఉందని ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి తెలిపారు. రాజ్యపురస్కార్ సర్టిఫికెట్ అందుకున్న స్కౌట్ విద్యార్థి శ్రీనివాసులు ఎమ్మెల్యే ప్రత్యేక అభినందనలు తెలిపారు. రెండో ఏడాది కూడా శ్రీకాళహస్తి బాబు అగ్రహారం మునిసిపల్ హైస్కూల్‌కు చెందిన స్కౌట్ విద్యార్థి శ్రీనివాసులు రాజ్యపురస్కార్ అవార్డుకు ఎంపికై సర్టిఫికెట్ అందుకొని శ్రీకాళహస్తి ఖ్యాతిని మరింత ఇనుమడింపజేశారని తెలిపారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో స్కౌట్ విద్యార్థులు సమాజసేవలుగా రాణిస్తున్నారని, క్రీడా విద్యార్థులు క్రీడలలో బాగా రాణించాలని, అలాగే స్కౌట్ విద్యార్థులు, క్రీడా విద్యార్థులు మరింత రాణించేందుకు తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. భవిష్యత్తులో వీరు మరెన్నో ఉన్నత స్థాయికి వెళ్లడానికి అన్నివిధాలా సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సైబర్ క్రైమ్ నిపుణులు ఐవిల్ నరసింహరావు సూచించారు. శ్రీకాళహస్తి మండలం కాపుగున్నేరి వద్ద స్కిమ్స్ కళాశాలలో గురువారం సైబర్ నేరాలపై ఆయన అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఆన్ లైన్ మోసాలు, ఓటీపీ మోసాలు, డిజిటల్ అరెస్ట్, లోన్ యాప్స్.. జాగ్రత్తలు గురించి వివరించారు. అదేవిధంగా పార్సెల్ మోసాలు, ఫేక్ వాయిస్ కాల్స్, ఫేక్ వాట్సాప్ కాల్స్, గూగుల్ సెక్యూరిటీ మీద, మెయిల్స్ మోసాలు, పాస్ వర్డ్ మోసాలు, డిజిటల్ ఫుట్ ప్రింట్స్, క్రెడిట్ కార్డు మోసాలు, ఏటీఎం కార్డుల మోసాలు.. జాగ్రత్తలు గురించి విద్యార్థులకు వివరించారు. ప్రజలు ఎవరూ సైబర్ నేరాలకు గురి కాకుండా ఉండాలన్నదే ప్రభుత్వ ఆశయమన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ కె. నరసింహామూర్తి, శ్రీకాళహస్తి రూరల్ ఇన్‌స్పెక్టర్ యం.రవి నాయక్, ఎస్ఐ నరసింహారావు, కళాశాల కరస్పాండెంటు మిద్దెల హరి, ప్రిన్సిపాల్ గీతాదేవి, విద్యార్థులు, పోలీసులు పాల్గొన్నారు.

టీటీడీ ఛైర్మన్‌కు ఎస్సీవీ సన్మానం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: తిరుమల తిరుపతి దేవస్థానం ఛైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేసిన బొల్లినేని రాజగోపాల్ నాయుడు, పాలక మండలి సభ్యులు జ్యోతుల నెహ్రూను గురువారం తిరుమలలో శ్రీకాళహస్తి మాజీ శాసనసభ్యులు ఎస్సీవీనాయుడు సన్మానించి శు భాకాంక్షలు తెలియచేశారు. ఈ సందర్భంగా ఎస్సీవీనాయుడు మాట్లాడుతూ... సనాతన ధర్మాన్ని కాపాడాలని, సామాన్య భక్తులకు వేంకటేశ్వరస్వామి దర్శనం ఆనందదాయకంగా కలిగేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ తిరుపతి పార్లమెంటు రైతు ఉపాధ్యక్షులు ప్రకాష్ నాయుడు, గోగినేని భాస్కర్ నాయుడు, గోగినేని సురేష్ నాయుడు పాల్గొన్నారు.

చెవిరెడ్డి అవాస్తవ ఆరోపణలు మానుకో

తెదేపా రాష్ట్ర రైతు కార్యదర్శి ఈశ్వరవాక శివకోటీశ్వర్ రెడ్డి

విశాలాంధ్ర-చంద్రగిరి: చంద్రగిరి మాజీ శాసన సభ్యులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి మా నాయకుడైన చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే నాని పై అవాస్తవ ఆరోపణలు మానుకోకపోతే ప్రజలు తగిన రీతిలో బుద్ధి చెబుతారని సమాజంలో చెవిరెడ్డి పరువు నిలుపుకోవాలని తెదేపా రాష్ట్ర రైతు కార్యదర్శి ఈశ్వరవాక శివకోటీశ్వర్ రెడ్డి తీవ్రంగా హెచ్చరించారు. ఎమ్మెల్యే నాని ప్రతి మద్యం దుకాణం నుంచి బెదిరించి భయపెట్టి 30 శాతం వాటాను లాక్కున్నాడని యువతకు విచ్చలవిడిగా మద్యం అందించి వారి జీవితాలతో ఆటలాడుతున్నారని, ఉద్యోగుల బదిలీలపై కూడా తప్పుడు ఆరోపణలు చేస్తూ వాట్సప్ గ్రూపుల్లో పెట్టించటంపై ఆయన ఓ ప్రకటనలో తీవ్రంగా స్పందించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి సరిగ్గా 100 రోజులు కూడా కాలేదని ఓడిపోయిన చెవిరెడ్డి ఈ వందరోజులు కూడా భరించలేని పరిస్థితుల్లో తన అవినీతి అక్రమాలను కప్పిపుచ్చుకోవడానికి తాను చేస్తున్న నీచపు పనులను ప్రజలు గమనిస్తున్నారని పేర్కొన్నారు.

తిరుమలలో డంపింగ్ యార్డును పరిశీలించిన టీటీడీ చైర్మన్

విశాలాంధ్ర - తిరుమల కల్చరల్ : తిరుమలలోని కాకులమాను దిబ్బ వద్ద ఉన్న డంపింగ్ యార్డును గురువారం ఉదయం టీటీడీ చైర్మన్ బి.ఆర్.నాయుడు పరిశీలించారు. చెత్త సేకరణ, తడి చెత్త, పొడి చెత్త విభజన, వ్యర్థాల నిర్వహణ వంటి అంశాలను సంబంధిత అధికారులను అడిగితెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో టీటీడీవీజీవోసురేంద్ర పాల్గొన్నారు.

కృష్ణాపురం డ్యాం నీరు వృధా !

చోద్యం చూస్తున్న ఇరిగేషన్ అధికారులు

సత్వరం లీకేజీని అరికట్టాలి: ఏపీ రైతు సంఘం, సిపిఐ

విశాలాంధ్ర - కార్వేటినగరం : చిత్తూరు జిల్లా కుచెందిన ఏకైక సాగు నీటిప్రాజెక్టు అయిన కృష్ణాపురం డ్యాం నీళ్లు వృధా అవుతున్నా జిల్లా ఇరిగేషన్ అధికారులు అలసత్వం వహిం చడం దుర్మార్గమని ఏపీ రైతుసంఘం జిల్లా అధ్యక్షుడు డా.టి.జనార్ధన్, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.నాగరాజులు విమర్శించారు. గురువారం కార్వేటినగర సమీపంలోని కృష్ణా పురం ప్రాజెక్టును రైతు సంఘం, సిపిఐ ప్రతినిధి బృందం సందర్శించగా ఇరిగేషన్ అధికా రుల నిర్వాకం వెలుగులోకి వచ్చిందని తెలిపారు. చిత్తూరు జిల్లాలో తీవ్ర కరువు పరిస్థితులు నెలకొని ఖరీఫ్‌లో సైతం 25శాతం పంట వేయని దుస్థితి నెలకొని ఉందని,వర్షపు నీటితో నెలకొని ఉన్న ఈ ప్రాజెక్టు సైతం గేట్లు మరమ్మత్తులు చేయని కార ణంగా నీరు వృధాగా వెళ తున్నాయని వారు పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ జోక్యంచేసుకొని వెంటనే శాఖ నీటిపారు దలశాఖ అధికారులను అప్రమత్తం చేసి లీకేజీ అరికట్టాలని వారు డిమాండ్‌చేశారు. లేనిచో రైతాంగం ఆగ్రహానికి గురి కావాల్సివస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నేతలు శ్రీరాములు, వేలన్ తదితరులు పాల్గొన్నారు.

కుప్పంలో ఇంటి నిర్మాణ పనులు పరిశీలించిన నారా బ్రాహ్మణి

విశాలాంధ్ర - కుప్పం : శివపురం సమీపంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిర్మిస్తున్న ఇంటి నిర్మాణాన్ని రాష్ట్ర ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ సతీమణి నారా బ్రాహ్మణి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఇంటి నిర్మా ణాన్ని పరిశీలించేందుకు వచ్చిన నారా బ్రాహ్మణిని కుప్పం నియోజకవర్గ సమన్వయ కమిటీ చైర్మన్, ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ , ఎపిఎస్ఆర్టిసి వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నం, సీఎం వ్యక్తిగత కార్యదర్శి మనోహర్,తెలుగుదేశం పార్టీ సలహాదారులు నరేష్ ఆచారి , రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ సురేష్‌బాబు ఆమెను మర్యాద పూర్వ కంగా కలిశారు. ఇంటి నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని నిర్మాణం చేపడుతున్న ఎల్ అండ్ టి ప్రతినిధులను ఆమె కోరారు.

టీటీడీ చైర్మన్ బి.ఆర్.నాయుడుకి ఘన స్వాగతం పలికిన చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని దంపతులు

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : మొట్టమొదటిసారిగా టీటీడీ ఛైర్మన్ గా పదవి బాధ్యతలు చేపట్టిన అనంతరం తిరుపతి రూరల్ మండలం రఘునాథ రిసార్ట్స్ లోని ఎమ్మెల్యే పులివర్తి నాని నివాసానికి విచ్చేసిన టీవీ5 అధినేత, టీటీడీ ఛైర్మన్ బి.ఆర్.నాయుడికి చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని దంపతులు ఘన స్వాగతం పలికారు.టీటీడీ ఛైర్మన్ బి.ఆర్. నాయుడుకు పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువతో ఎమ్మెల్యే పులివర్తి నాని దంపతులు సత్కరిం చారు.చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని కుటుంబ సభ్యుల యోగక్షేమాలు అడిగి తెలుసు కున్న అనంతరం పలు విషయాలపై ఇరువురు మాట్లాడుకున్నారు.ఈ కార్యక్ర మంలో తిరుపతి రూరల్ మండలం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి : కలెక్టర్

విశాలాంధ్ర - చిత్తూరు : విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్న స్థాయికి ఎదగాలని.జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తెలిపారు. యాద మరి మండలం కే.గొల్లపల్లి ఉన్నత పాఠశాలలో విద్యార్థుల కోసం యాదమరి ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ వారు రూ 50 లక్షల నిధులతో విద్యార్థులకు వంటగది బాలికలకు మరుగు దొడ్లు డైనింగ్ హాల్ వాలీబాల్ టెన్నిస్ కోర్టుకు నిర్మించారు.వీటిని కలెక్టర్ ఆయిల్ కార్పొరేషన్ అధికారులు గురువారం ప్రారంభించారు ఈ సంద ర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలకు ఎంతో సహృదయంతో విద్యార్థుల కోసం 50 లక్షలు తో కార్పొరేట్ పాఠశాలతో సమానంగా అన్ని నిర్మించి ఇచ్చారని ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ వారికి ప్రత్యేక ధన్యవాదాలని కలెక్టర్ తెలిపారు. విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదిగి ఇలాంటి సేవాభావ కార్యక్రమాలు మీరు కూడా చేపట్టాలని సూచించారు. ఇండియన్ ఆయిల్ ఏపీ తెలంగాణ ఈ డి అనిల్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠ శాలలో ఎక్కువ శాతం మంది పేద విద్యార్థులకు ఉంటారని వారిని దృష్టిలో పెట్టుకొని కంపెనీ ఆదేశాల మేరకు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. విద్యా ర్థులు బాగా చదివి తల్లిదండ్రులకు ఉపాధ్యా యులకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. ఈ సంద ర్భంగా విద్యార్థులు వేసిన సాంస్కృతి కార్యక్రమాలు అందరిని అల్లరించాయి. ఈ కార్యక్రమంలో ఐఓసీఎల్ ప్రతినిధులు సూరజ్ కుమార్ పట్నాయక్.సర్దార్.అరుణ్‌ప్రసాద్. డిప్యూటీ డిఈఓ చంద్రశేఖర్ ఏపీవో జయప్రకాష్ . ఎమ్మార్వో పార్థసారథి ఎంపీడీవో వేణు. ఎంఈఓ రుక్మిణి హెచ్ఎంలలిత ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

నాణ్యమైన విద్యుత్ సరఫరా లక్ష్యంగా సబ్ స్టేషన్‌ల ఏర్పాటు: జెసి

విశాలాంధ్ర - తిరుపతి : ఆంధ్ర ప్రదేశ్‌లోని పలు విద్యుత్ ప్రాజెక్టుల ప్రారంభోత్సవం మరియు శంఖుస్థాపన కార్యక్రమమంను గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వర్చ్యువల్ పద్దతి ద్వారా ప్రారంభించారు.అందులో భాగంగా తిరుపతి జిల్లాలోని సూళ్లూ రుపేట మన్నార్, పోలూరు నందు 220/132 విద్యుత్ ఉప కేంద్రం నందు శంఖుస్థాపన శిలా ఫలక ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహణలో మాంబట్టు సబ్ స్టేషన్ కు రూ, 43.53 కోట్ల వ్యయంతో నూతనంగా 132/33 కె.వి విద్యుత్ ఉపకేంద్రం, నిర్మాణ శంకుస్థా పనను వర్చువల్ పద్దతి ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్ర బాబు నాయుడు ప్రారంభించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ నాణ్యమైన, హెచ్చు తగ్గులు లేని విద్యుత్ సరఫరా లక్ష్యంగా సబ్ స్టేషన్లు ఏర్పాటు చేపడుతు న్నారని, దీని వలన మాంబట్టు విద్యుత్ ఉపకేంద్రం నుండి మాంబట్టు సెజ్, అపాచి సెజ్, తడ, బి.వి.పాలెం, అక్కంపేట, కదలూరు, సూళ్లూరుపేట పేట పారిశ్రామిక వినియోగదారుల కు సూళ్లూరుపేట, తడ మండలాలలో గృహ మరియు వ్యవసా యము నకు నాణ్యమైన విద్యుత్ ను అందించగలమని ఈ మాంబట్టు సబ్ స్టేషన్ వలన సుమారు 3 లక్షల మంది లబ్ధిదారులకు ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. మన రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు మెరుగైన సేవలు అందిం చడానికి కట్టుబడి ఉందని తెలిపారు.ఈ కార్యక్రమానికి తిరుపతి జిల్లా జాయింట్ కలెక్టర్ శుభమ్ బన్సల్, సూళ్లూరు పేట ఆర్. డి. ఓ. కిరణ్మయి, సూళ్లూరుపేట మాజీ శాసన సభ్యులు శ్రీ నెలవల సుబ్రహ్మణ్యం,తహశీల్దార్ నరసింహా రావు, ప్రజా ప్రతినిధులు, విద్యుత్ శాఖ, ఎస్.ఈ బి.వి. శేషా రెడ్డి, డి.ఈలు బలరాం మూర్తి, బాలకేశ వులు, రఘు నందన్, రవికుమార్, శ్రీనివాసులు రెడ్డి, సురేష్, జనార్దన్ రెడ్డి,శ్రీమతి హేమలత, ఇతర అధికా రులు, రైతులు పాల్గొన్నారు.

ఇళ్ల పట్టాలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే, కలెక్టర్

విశాలాంధ్ర-వెంకటగిరి: వెంకటగిరి రూరల్ మండలం, చింతగుంట పంచాయతీలోని గుండ్లసముద్రం గ్రామ గిరిజన కాలనీ నందు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మరియు టీవీఎస్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సుమారు 30 కుటుంబాలకు ఉచిత నిర్మాణం చేసి ఇచ్చే విధంగా ఇళ్ల పట్టాలను తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటే శ్వర్, శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ , టీవీఎస్ ప్రతినిధితో కలిసి పంపిణీ చేశారు. ఈ కార్యక్ర మంలో రూరల్ మండల అధ్యక్షులు, మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు, తహసీల్దారు, మండల అధికా రులు, తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు కార్యకర్తలు, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

క్రమశిక్షణకు మారు పేరు స్కౌట్స్ అండ్ గైడ్స్ : జిల్లా విద్యాశాఖాధికారి కె. వి.ఎన్.కుమార్

విశాలాంధ్ర - తిరుపతి : భారత్ స్కౌట్స్ మరియు గైడ్స్, 75వ ఆవిర్భావ దినోత్స వాన్ని పురస్కరించుకొని తిరుపతి జిల్లాలో మంగళంలో వున్నా జిల్లాలో పరిషత్ ఉన్నత పాఠశాల జరిగిన కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి కేవీక్ కుమార్ మాట్లాడుతూ ప్రతీ పాఠశాలలో స్కౌట్, గైడ్ యూనిట్స్ విధిగా ఏర్పాటుకు కృషి జరుగుతుందని 2024-25వార్షిక సం. ము నకు గాను జిల్లాలో 1500 పాఠశాల లలో స్కౌట్ శాఖలు ఏర్పాటుకు తగు చర్యలు తీసుకుంటున్నామని. ఇందులో ప్రధాన మంత్రి శ్రీ క్రింద తిరుపతి జిల్లాలో 40 పాఠశాలలకు 50 వేల చొప్పున సమగ్ర శిక్ష ద్వారా ఇవ్వడమే కాకుండా, వారికి ప్రత్యేక క్రమంగా కార్యాచరణ, శిక్షణలు జరుగుతాయాని, మన జిల్లా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములో 2023-24కు గాను 568 యూనిట్స్‌తో ప్రప్రథమ స్థానాన్ని పొందిందనీ దానిని అలాగే నిలుపు కొనుటకు కార్యర్థం కృషి చేయాలన్నారు. అందుకు జిల్లా యంత్రంగం, విద్యాశాఖ పూర్తి సహాయ సహకా రములు అందిస్తుందని తెలిపారు. స్వచ్ఛ భారత్ తో బాటు, క్రమం శిక్షణ, పరిసరాల పరిశుభ్రత, మొక్కలు నాటి పెంచుచూ, వాటి సంరక్షణ, ప్లాస్టిక్ వాడకం తగ్గించుట పై విద్యార్థులు స్కౌట్, గైడ్స్ గా చేరి ప్రతీ విషయంపై అవగాహన పెంచుకొని, పాఠశాల వ్యక్తి గత అభివృద్ధికి కృషిచేయాలన్నారు. తిరుపతి జిల్లా ఉప విద్యాధికారి బాలాజీ తెలియజేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా వయోజన వనరుల కమిషనర్ . ఎం.ఎం.రెడ్డి అధ్యక్షత వహించగా, జిల్లా కార్యదర్శి జయరాం. వార్షిక నివేదిక సమర్పించి, ఫ్లాగ్ డే స్టిక్కర్స్ ను విడుదల చేశారు. నిర్వాహక కమిషనర్ కోటేశ్వర రావు స్కార్ఫ్ అధికారులను సత్కరించారు.జిల్లా కార్యాలయ కమిషనర్ రమేష్ బాబు, శిక్షణా కమిషనర్ వెంకటేష్ లు కూడా స్కౌట్ కార్యక్రమలపై అవగాహన కల్పిస్తూ, ప్రభుత్వ శాఖలలో ఇస్తున్న కోట పై అవగాహ నను ఇచ్చారు.మాస్టర్స్ అడ్వాన్స్ కోర్స్ చేసిన వారికీ గుర్తింపు పత్రములు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యా యులు, స్కౌట్ మాస్టర్స్, మునిరత్నం, వెంకటేశు, రామకృష్ణ, వెంక టాద్రి, మురళి, హేమకుమార్, గైడ్ కెప్టెన్లు పాల్గొన్నారు.